ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

ఆదివారం 19 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 32 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

బాణసంచా కర్మాగారంలో

## భారీ పేలుడు

8 మంది దుర్మరణం..15 మందికి తీవ్ర గాయాలు

అహ్మదాబాద్‌లోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. రామోల్–గట్రాడ్ రోడ్డులోని కర్మాగారంలో ప్రమాదం జరిగి 8 మంది మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు.

- అహ్మదాబాద్ (సింగిడి)



2



2

పవన్ కళ్యాణ్‌కు

## లోకేశ్ పరామర్శ

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి

# కఠిన చట్టం

ఆహారకల్తీ అంశంపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

సమీక్షకు హాజరైన సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్

ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాలు కల్తీమయం కావడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై ఎంసీహెచ్‌ఆర్డీలో రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

- హైదరాబాద్, జూన్ 18(సింగిడి)



ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలతో అమ్ముతున్నారని, అయితే అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారుల సీఎం ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆహార కల్తీకి సంబంధించి సమాచార సేకరణకు విజిల్ బ్లోయర్లను నియమించాలని, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సి.వి.ఆనంద్, సీఎం సలహా దారు రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఎన్.శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### అథ్లెట్ ప్రవల్లికకు సిఎం అభినందనలు



హైదరాబాద్,జూలై18 (సింగిడి): చైనాలోని ఒర్డోస్‌లో జరిగిన తొలి ఆసియా అండర్–23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2026లో మహిళల 4–400 మీటర్ల రిలే పోటీలో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని నరిమళ్ల ప్రవల్లికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

2





భారత అంతరిక్ష రంగంలో

## సరికొత్త అధ్యాయం

స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం

తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం

అరగంటలోపే సరిదిద్ది ప్రయోగాన్ని పూర్తి చేసిన షార్

ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం

ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' 'విక్రమ్–1' రాకెట్ రూపొందించింది. శ్రీహరి కోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది

శ్రీహరికోట,జులై18 (సింగిడి)



'విక్రమ్-1' విజయవంతంపై

### ప్రధాని మోడీ హర్షం

స్కైరూట్ ఏరోస్పేస్ బృందానికి ఫోన్‌లో అభినందనలు

ఇంజనీర్ల కృషిని ప్రశంసిస్తూ.. తనను కలవాలని సందేశం

2

నేనున్నంత వరకు

## బీఆర్ఎస్‌కు అధికారం కల్ల

వేల ఎకరాల్లో ఫామ్ హౌజ్ లతో కులకుతున్న నేతలు



నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు

దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ

అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్

అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సిఎం రేవంత్ విమర్శలు

దొరల గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవిగా, గాయకుడిగా తెలంగాణ సమాజానికి సుపరిచితులైన ఆయన.. తనకు ఆత్మబంధువని చెప్పారు. ఆయన జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు.

2

- హైదరాబాద్, జూలై18 (సింగిడి)

ఎల్‌నినో ప్రభావంతో

## విద్యుత్ కొరత రావద్దు

అవసరమైన సరఫరా కొనసాగించాలన్న భట్టి





ఎల్‌నినో సవాళ్లను ముందుగానే అంచనా వేసి రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ఎలాంటి ప్రభావం పడకుండా ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

హైదరాబాద్,జూలై18 (సింగిడి)

ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని విస్తరించడం, రాష్ట్రవ్యాప్తంగా 'పవర్ అంబులెన్స్' సేవలను బలోపేతం చేయడం, అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించడం, ఐటీ కారిడార్‌లో అవసరమైన చోట సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు

...మిగతా 2లో



జాతీయ చలనచిత్ర

### అవార్డుల ప్రకటన

ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కమిటీ కుర్రోళ్లు ఎంపిక

విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులు

2

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది.

న్యూఢిల్లీ,జూలై18 (సింగిడి)

నేనెప్పుడూ పదవులు

### అడుక్కోను

నా నిర్ణయాలన్నీ సంచలనంగానే ఉంటాయి

రాజగోపాలరెడ్డి సంచలన వ్యాఖ్యలు

2

గుంటూరులో

### అమానవీయ ఘటన

మహిళను వివస్త్రను చేసి కొట్టిన టిడిపి నేత

నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు

టిడిపి నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే

9మందిపై కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు



లక్షల ఉద్యోగాల హామీ

# ఏమయ్యింది

కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా



ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి

తెలంగాణలో లూటీ జరుగుతోంది

మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది

చాయ్ పే చర్చాను మరచిన రాహుల్

బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు

ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోకనేగర్‌లో చారుపే చర్చా పెట్టింది అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్"నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు.

హైదరాబాద్,జూలై18 (సింగిడి)

2

### స్కైరూట్ మన టీ హబ్‌లోనే పుట్టింది

విక్రమ్ విజయవంతంపై కెటిఆర్ అభినందనలు

చేపలవేటకు వెళ్లిన

### ఐదుగురు మృతి

ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం

*ఎటపాక మండలం గొల్లగూడెం వద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిని ఊకె సుశీల(37), ఊకె లక్ష్మి (37), తుర్రం భారతి(40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేశ్ (38)గా పోలీసులు గుర్తించారు. వారంతా గొమ్ము కొత్తగూడెం గ్రామ వాసులుగా వెల్లడించారు.*

పోలవరం,జూలై18 (సింగిడి)

2



పర్యావరణవేత్త వాంగ్‌చుక్

### ఆస్పత్రికి తరలింపు

హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలో చికిత్స

మెడికల్ విద్యార్థినితో పాటు ప్రేమిస్తున్న

## యువకుడు ఆత్మహత్య

ఒకే ఊళ్లో వేర్వేరు చోట్ల ఇద్దరు ఉరేసుకుని మృతి



2

జిల్లాలో వైద్య విద్యార్థిని, ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

నల్లగొండ,జూలై18 (సింగిడి)

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
19 జులై 2026

## పర్యావరణవేత్త వాంగ్‌చుక్
# ఆస్పత్రికి తరలింపు

**న్యూఢిల్లీ,జూలై18 (సింగిడి):**
ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుకనుశపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన వైద్యసహాయం అందించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుకను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియుతంగా వ్యవహరించా లని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని ఢిల్లీ పోలీసులు ఎక్స వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.

## చేపలవేటకు వెళ్లిన
# ఐదుగురు మృతి

బాధితులంతా చేపలు పట్టేందుకు గోదావరి నదిలోకి వెళ్లారు. అయితే, ప్రమాదవశాత్తూ వారంతా గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి వారిని విగతజీవులుగా బయటకు తీశారు. ఈ ఘటనతో గొమ్ము కొత్తగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

**సీఎం చంద్రబాబు విచారం**

పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారన్న విషయంపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెంనకు చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లకిë, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేష్ అనే ఐదుగురు వేటకు వెళ్లి మృత్యువాత పడినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఐదుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలవరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు.

## ఎల్‌నినో ప్రభావంతో
# విద్యుత్ కొరత రావద్దు

చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అదే విధంగా, తెలంగాణ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి కొత్త బొగ్గు బ్లాకలే సాధన, తాడిచర్ల-2 బ్లాకలోనిర్ణీత గడువులో ఉత్పత్తి ప్రారంభం, కోయగూడెం3, సత్తుపల్లి3 బ్లాకలేను సింగరేణికి దక్కేలా కార్యాచరణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఇంధన భద్రతను మరింత బలోపేతం చేస్తూ ప్రతి రంగానికి విశ్వసనీయ విద్యుత్ అందించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి అన్నారు.

## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

## మెడికల్ విద్యార్థినితో పాటు ప్రేమిస్తున్న
## యువకుడు ఆత్మహత్య

సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ తొలి సంవత్సరం చదువుతున్న యువతి.. ప్రిపరేషన్ హాలిడేస్ నిమిత్తం స్వగ్రామమైన మునుకుంట్లకు వచ్చింది. శుక్రవారం సాయంత్రం ఇంట్లో దూలానికి ఉరివేసుకున్న స్థితిలో యువతి కనిపించింది. సాయంత్రం ఇంటికి వచ్చిన ఆమె సోదరి ఈ విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన చరణ్ అనే యువకుడు.. యువతిని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో చరణ్ కూడా తమ వ్యవసాయ బావి వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. శుక్రవారం సాయంత్రం చరణ్ మరో వ్యక్తితో కలిసి యువతి ఇంటికి వెళ్లి వచ్చిన తర్వాతే ఈ రెండు ఘటనలు చోటుచేసుకోవడంతో యువతి మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చరణ్ బలవంతం చేశాడా, లేదా మరేదైనా అఘాయిత్యానికి పాల్పడ్డాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువతి తండ్రి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో వార్డు బారుగా పనిచేస్తుండగా, తల్లి స్వగ్రామంలో కూలీగా పనిచేస్తున్నారు.

## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది.

# నేనున్నంత వరకు బీఆర్ఎస్‌కు అధికారం కల్ల

ప్రజా గాయకుడు గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు ఎదుట ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబె



ట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక చేయడం ద్వారా కోట్లు సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్ట్రానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. మీరు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయింద్రు అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు. వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలి వచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పాటించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలు, మూడు యూనివర్సిటీలు వచ్చాయా నెలకు రూ.4వేల భృతి వచ్చిందా పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో మీరే ఆలోచించాలన్నారు. జిత్తులమారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్ విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## గుంటూరులో అమానవీయ ఘటన

**గుంటూరు,జూలై18 (సింగిడి):**
గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళను వివస్త్రను చేసి విపరీతంగా కొట్టడం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆమె ఇంటి పైప్‌లైన్‌కు ఉన్న మోటారును తొలగించాలని ఆ ప్రాంత టీడీపీ నేత మ్లలెల వెంకట రమణ మూర్తి ఇటీవల నగర పాలక సంస్థలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమె.. మ్లలెల మూర్తిని కలిసి.. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ పైప్‌లైన్‌కు మోటారు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పింది. ఈ సందర్భంగా దానిని తొలగించాల్సిందేనని మూర్తి హుకుం జారీ చేశాడు. దీంతో బుధవారం సాయంత్రం వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మూర్తి బెదిరించడంతో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె.. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. అయితే పోలీసులు బందోబస్తుకు వెళ్తున్నామని చెప్పడంతో తిరిగి ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మూర్తి, ఆయనకు చెల్లి వరుస అయ్యే ట్రాన్స్ జెండర్ మాధవితో పాటు కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా ఆమెపై దాడికి దిగారు. ఆమెను కింద పడేసి కాళ్లతో కొట్టుకుంటూ అడ్డు వచ్చిన ఆమె కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. అక్కడితో వదలవికుండా నడి రోడ్డుపై ఆమెను వివస్త్రను చేసి మరి తీవ్రంగా దాడి చేశారు. నోటివికొచ్చినట్లు బూతులు తిడుతూ నడి రోడ్డుపై 10 నిమిషాల పాటు కూర్చోబెట్టి.. మూత్రం పోసుకువినేలా దాడి చేశారు. ఆమె వెంటపడి దుస్తులు చించేసి పూర్తిగా వివస్త్రను చేశారు. వదిలిపెట్టాలని బాధితురాలు ఎంతగా వేడుకున్నా కనికరించలేదు. నడిరోడ్డుపై మళ్లీ దౌర్జన్యానికి దిగగా.. స్థానిక మహిళలు అడ్డుకుని బాధితురాలికి దుస్తులు అందించారు. స్థానికులు గుమికూవిడడంతో వారు వెళ్లిపోయారు. అనంతరం స్థానికుల సహావియంతో బాధితురాలు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. పోలీసులు మూర్తితో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. బాధితురాలు ఈ నెల 16న ఫిర్యాదు చేయడంతో మూర్తి, అతని సోదరితో కలిపి 9 మందిపై కేసు నమోదు చేశామని నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మహిళల గౌరవం, భద్రతకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21వ డివిజన్ కార్యదర్శి వెంకటరమణమూర్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బాధితురాలితో రాజీ చేసేందుకు టీడీపీ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఈ వ్యవహారం వైఎస్సార్‌సీపీ నేతల దృష్టికి వెళ్లకముందే సద్దుమణిగేలా చూడాలని పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కొందరు నేతలను పురవిమావియించినట్లు సమాచారం. బాధితువిలకు నచ్చవిజెప్పి.. లేదా బెదిరించి రాజీ కుదిర్చేలా చూడటానికి కొందరు నేతలు మధ్యవర్తిత్వం నెరపవిడం నగరంలో చర్చనీవియాంవిశమైంది. నిందితులపై చర్యలు తీసుకోకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. హోం మంత్రి, మహిళా కమిషన్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేను ఎప్పుడూ పదవులు అడుక్కోను

**హైదరాబాద్,జూలై18 (సింగిడి):**
నేను ఎప్పుడూ పదవులు అడుక్కోను.. నేనొక ఫైటర్‌ను. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ఒక రెవల్యూషన్ లాగే ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. తనను ఓడించడానికి వంద మంది ఎమ్మెల్యేలు మునుగోడుకు వచ్చారని, అలాగే ఎమ్మెల్సీ పోటీలో తాను నిలబడితే ఆనాడు కేసీఆర్‌కు నిద్ర కూడా పట్టలేదని తన రాజకీయ రికార్డును గుర్తుచేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియా ప్రతినిధులతో జరిపిన చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. తన మంత్రి పదవి, కుటుంబంలో ఇద్దరికి పదవుల అంశంపై వస్తున్న విమర్శలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ.. ఎన్నికల ముందు ఏఐసీసీ నాయకత్వం ఆరుగురు సీనియర్లకు మంత్రి పదవులు ఇస్తామని హామీ ఇచ్చిందని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. 'హైకమాండ్ ఆరుగురిలో ఐదుగురికి మంత్రి పదవులు ఇచ్చింది. కానీ నా ఒక్కడికే ఇవ్వలేదు. అలాగని నేను పదవి కోసం అడుక్కునే టైం ఇది కాదు' అని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి పదవి దక్కకపోవడంపై తన అంతరంగాన్ని ఆయన ఈ సందర్భంగా బయటపెట్టారు. సొంత అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే క్యాబినెట్ మంత్రిగా ఉన్నందున, 'ఒకే కుటుంబానికి ఒకే పదవి' అనే నిబంధన వల్లే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదనే ప్రచారంపై ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫ్యామిలీ రూల్స్‌పై స్పందిస్తూ.. భార్యాభర్తలు మాత్రమే ఒక కుటుంబం కిందకు వస్తారు. కానీ అన్నాదమ్ములు ఒకే కుటుంబం ఎలా అవుతారని ప్రశ్నించారు. దీనికి ఉదాహరణగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులను ప్రస్తావిస్తూ.. 'ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మావతి ఇద్దరూ ఒకే ఫ్యామిలీ అవుతారు. కానీ మేము అన్నదమ్ములం, ఇద్దరం వేర్వేరు ఇళ్లలో ఉంటున్నాం. అలాంటప్పుడు అన్న, నేను ఇద్దరం ఒకే కుటుంబం అంటే ఎలా కుదురుతుందని రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. భిన్నమైన ఇళ్లలో ఉంటూ రాజకీయంగా విడివిడిగా కష్టపడుతున్న తమకు ఈ నిబంధన వర్తింపజేయడం సరికాదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## అథ్లెట్ ప్రవల్లికకు సిఎం రేవంత్ అభినందనలు

మంత్రి అడ్లూరి, ఉన్నతాధికారులతో కలిసి ప్రవల్లిక ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభినందించిన సిఎం క్రీడలకు తెలంగాణ కేంద్రంగా మారాలని అభినందించారు. ప్రవల్లికకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన పక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూకë ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభారు, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూకëరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్ కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది.

### 'విక్రమ్-1' విజయవంతంపై
## ప్రధాని మోడీ హర్షం

తొలి ప్రైవేటు అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతమైన వెంటనే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మోదీ. ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన.. ఈ ఘనత దేశానికి గొప్ప విజయమని అభివర్ణించారు. భారత అంతరిక్ష ప్రయాణంలో ఇదో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. 'ప్రయోగాన్ని నేను ప్రత్యక్షంగా వీక్షించాను. దీని వెనుక ఎందరో యువ ఇంజినీర్ల శ్రమ దాగుంది. మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. ఇది ఆరంభం మాత్రమే. ఈ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి' అని స్కైరూట్ టీమ్‌ను ప్రోత్సహించారు.



## స్కైరూట్ మన టీ హబ్‌లోనే పుట్టింది

**హైదరాబాద్,జూలై18 (సింగిడి):**
టి హబ్ వేదికగా ఏర్పడ్డ స్కైరూట్ సంస్థ శ్రీహరికోటలో చేపట్టిన విక్రమ్-1 రాకెట్ ప్రయోగ విజయవంతం కావడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ సరూర్ నగర్‌లో తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. టీ హబ్‌లో పురుడు పోసుకున్న కంపెనీ పేరు స్కైరూట్. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏండ్లు అయింది. ఇవాళ భారతదేశ చరిత్రలో ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఆ కంపెనీ మన టీహబ్ నుంచే వచ్చిందన్నారు. ఇవాళ ఉదయమే ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజు శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్‌ను పంపిన స్కైరూట్ కంపెనీకి చప్పట్లతో అభినందనలు తెలుపాలని కేటీఆర్ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. ఇస్రో నుండి తొలిసారి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం సక్సెస్ అవడంతో స్కైరూట్ కంట్రోల్ సెంటర్‌లో సంబురాలు చేసుకుంటున్నారు.

## బాణసంచా కర్మాగారంలో
# భారీ పేలుడు

బాధితుల్లో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి తరలించిన సహాయక సిబ్బంది.. మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిబిరం వెనుకే ఆ ఫ్యాక్టరీ ఉంది. పేలుడు శబ్దం విన్న వెంటనే శిబిరంలోని సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితులను ఆస్పత్రులకు తరలించడంతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించారు. అనంతరం ఘటనా స్థలికి ఐదు అగ్నిమాపక వాహనాలతో సిబ్బంది చేరుకున్నారు. తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపు చేశారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు బాణసంచా కర్మాగారానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించారు. ఈ పేలుడుతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని వారు వెల్లడించారు. కాగా, పేలుడు ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో స్థానికంగా భయాందోళనలు రేకెత్తినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని వారు వెల్లడించారు. బాణసంచా కర్మాగారంలో పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

**హైదరాబాద్,జూలై18 (సింగిడి):**
కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభారు అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్దీవాలా నేతృ త్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

## ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి కఠిన చట్టం

కొంతమంది అక్రమార్కులు ఆహార పదార్థాలను యథేచ్ఛగా కల్తీ చేస్తే సమాజంపై నిశ్శబ్ద దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో జనం ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో హెచ్‌ఫాస్ట్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు పాతబస్తీలోని రెండు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో తనిఖీలు నిర్వహించింది. నిర్వాహకులు అపరిశుభ్రంగా తినుబండారాలు తయారు చేస్తున్నట్లు గుర్తించింది. కల్తీ ఆహార పదార్థాలను అందిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసింది.



# విద్యార్థులు లక్ష్యాన్ని.. నిర్దేశించుకోవాలి

## మంత్రి గడ్డం వెంకట స్వామి

**సిద్ధిపేట బ్యూరో, జూలై 18(సింగిడి):** జిల్లాలోని నారాయణరావు పేట మండల పరిధిలోగల జక్కాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన, డైనింగ్ హాల్ కం మీటింగ్ హాల్, కిషన్ షెడ్లను శనివారం రోజున రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యను అందించుటకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడ్పాటున అందిస్తూ పాఠశాల డైనింగ్ హాల్, కిచెన్ ను నిర్మించిన దాత దొంతుల సుధాకర్ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ఊరిలోని ఇతర పెద్దలకు కూడా సమాజ సేవ చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ప్రదర్శనను చూస్తే ఈ పాఠశాల సంస్కృతి, విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల సాధిస్తున్న ఫలితాలు అన్నీ అందులోనే కనిపిస్తున్నా యన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పనిచేస్తూ అద్భుతమైన ఫలితాలు



సాధిస్తున్నా రన్నారు. మౌలిక సదుపాయాల పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలనీ సూచించారు. గొప్ప లక్ష్యంతో ఇప్పటి నుంచే కష్టపడాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమ---ఈ మూడు కలిసినప్పుడే ఏ లక్ష్యమైనా సాధించగలమన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 50 వేల మంది ఉపాధ్యాయులను నియమిం చిందన్నారు. విద్యార్థుల కోసం ఉదయం అల్పాహార పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు గణనీయంగా పెరిగిందన్నారు. అల్పాహార పథకం అమలుతో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోంద న్నారు. అలాగే ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తోందన్నారు. వీటి ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

విద్యార్థులందరూ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, నైపుణ్యాలను పెంపొం దించుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, జిల్లా ఇంచార్జి డిఇఓ, జడ్పీ సీఈఓ రమేష్, గ్రామ సర్పంచ్ భానుచందర్, డైనింగ్ హాల్ దాత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 2028లో ఎగిరేది గులాబీ జెండాయే..

## పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

## పటాన్చెరు గడ్డపై గులాబీ జెండా హోరు





**పటాన్చెరు, జూలై 18 (సింగిడి):** అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నేడు జాబ్ క్యాలెండర్ విడుదలచేయమంటే ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేస్తోందని.. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు.. 2028 ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగరం ఖాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో 1200 వాహనాల్లో గులాబీ శ్రేణులు బయలుదేరి వెళ్లాయి. శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీని జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పటాన్చెరు పురవీధుల గుండా ఓఆర్ఆర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్వయానా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ 2023 లో సరూర్ నగర్ స్టేడియం వేదికగా యూత్ డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటనను నమ్మి యువత, నిరుద్యోగులు ఓటు వేసి అధికారం అప్పగించి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న.. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఓటు కొట్టు..

జాబ్ పట్టు అని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. నేడు ఉద్యోగాలు ఏవని ప్రశ్నిస్తున్న నిరుద్యోగులను ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వ దురహంకారానికి అర్థం పడుతుందని విమర్శించారు. జాబులు నింపడంలో విఫలమైనా రేవంత్ రెడ్డి. రాహుల్ గాంధీ కి సూట్ కేసులు పంపడంలో గోల్డ్ మెడల్ సాధిస్తున్నారని ఎద్దేవా చేశారు. అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి.. ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని.. 2028లో తిరిగి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యువత, విద్యార్థి, నిరుద్యోగులకు సువర్ణ యుగం రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి, మహిళ, కార్మిక విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ హితాన్ని కోరేది సాహిత్యమే..

**అల్వాల్, జూలై 18 (సింగిడి):** సమాజ శ్రేయస్సుకు ఎల్లవేళలా సమాజ హితాన్ని కోరేది సాహిత్యమేనని గురు సహస్రవదాని డా కడిమిళ్ళ వరప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యం తో అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో కళాకౌముదినల్లాన్ చక్రవర్తులసాహిత్ అవధాని స్వర్ణావదానం మొదటి రోజు కార్యక్రమం పద్మావతి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు, అక్షర కౌముది సంస్థ చేస్తున్న సాహిత్య సేవలు ప్రశంసనీయం అని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. సమాజహితాన్ని కోరే కవులను రచయితల ను సాహిత్య అకాడమీ వారు ఎంతగానో ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ సాహిత్య సంస్థలకు అండగా నిలవడం అభినందనీయం అని సాహితీ వేత్తలు అన్నారు. అక్షర కౌముది సంస్థ అధ్యక్షులు తులసి విజయ లక్ష్మి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ అక్షర కౌముది సంస్థ గత ఏడు సంవత్సరాల నుంచి సామాజిక సాంస్కృతిక సాహిత్య రంగాల్లో సేవలందిస్తూ ఎప్పటికప్పుడు విన్నూతమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజాభ్యుదయం లో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు సహస్రవదాని డా కడిమిళ్ళ వరప్రసాద్ సంచాలకత్వంలో అవధాన కార్యక్రమం ఆసాంతం సాహితీ ప్రియులను సాహితీ రసజ్ఞులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈకార్యక్రమంలో శతావధానులు డా జి ఎం రామ శర్మ, అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపకులు



మారుమాముల దత్తాత్రేయ శర్మ, సంపాదకులు దర్శనం ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక మారుమాముల వెంకటరమణ శర్మ, దాసోజు పద్మావతి, డా సూర్యవర్ధిని, గాంధీ, సూర్య కుమారి, సాహితీ వేత్తలు కంది శంకరయ్య, వెలుదండ సత్యనారాయణ, పొత్తూరి సుబ్బారావు, దనికొండ రవి ప్రసాద్, ఎన్వీ రఘువీర్ ప్రతాప్ చిత్తోతోటి విజయ్ కుమార్, మాచవోలు శ్రీధర్, అన్నమరాజు ప్రభాకర్ ,జంధ్యాల సుబ్బలక్ష్మి, వేదాల గాయత్రి, కటకం వెంకట రామ శర్మ, ఆస్టకాల విద్యాచరణ్, ఉషారాణి, సంస్థ కోశాధికారి బచ్చల మాధవి, సంయుక్త సహాయ కార్యదర్శి పోచం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్ దేవేందర్



**అల్వాల్, జూలై 18(సింగిడి):** ప్రతి ఒక్కరూ బాధ్యతగాతమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూర్య కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం 193 డివిజన్ లోని బూత్ నంబర్ 351 లోని దినకర్ నగర్, వెస్ట్ వెంకటా పురం, నాగిరెడ్డి కాలనీలలో ఇంటింటి తిరిగి ఓటు హక్కు గురించి ప్రజలకు యువతకు అవగాహన కల్పించారు. అనంతరం వారు తన ఓటు ఫారంనునింపి సిబ్బందికి అందజేశారు.

## సర్ పక్రియ సాఫీగా సాగేలా

# సహాయ కేంద్రాలు పని చేయాలి

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, జూలై 18 (సింగిడి):** సర్ ప్రక్రియ సాఫీగా వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ లో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నెమలి అనిల్, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జెమిలా బేగం, శక్తి సాయి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వి కిట్టు, మేడ్చల్ జిల్లా కార్యదర్శిలు దంతూరి రాజు గౌడ్, పర్వతాలు, బాలరాజ్ గౌడ్, సినియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్, పీ. జీ సుదర్శన్, మక్తల బాలరాజ్, సురేష్, బెల్లం శ్రీను, కప్పర సాయిగౌడ్, జానీభాయ్, జానీ, కోయలకొండ రాజేష్, కంపెల్లి శివ, విజయ్ రెడ్డి, మనోహర్, టిల్లు, శ్రీనివాస్, నవీన్, శైలజ, లావణ్య, సునీత, ఇంతియాజ్, ఫిరోజ్, శ్రీను, వినేష్ సాయి, జయంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్ధవంతంగా సేవ చేయడమే సీపీ కనెక్ట్





## పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

## ప్రజల ఆధారిత పోలీస్ బలగాన్ని నిర్మించడమే లక్ష్యం

## సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత

**సిద్ధిపేట బ్యూరో, జూలై 18 (సింగిడి):** సమాజానికి సేవ చేస్తూ, ప్రాణాలను కాపాడుతూ తమ విధుల్లో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని వ్యక్తిగతంగా అభినందించడమే సీపీ కనెక్ట్ కార్యక్రమము ఉద్దేశ్యం. నేరాల గుర్తింపు, ప్రాణాలను రక్షించడం, కమ్యూనిటీ పోలీసింగ్ ప్రజల భద్రతను నిర్ధారించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి సీపీ వ్యక్తిగతంగా ప్రశంసా పత్రాలను అందజేస్తారు. ప్రతి నెలలోని ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సిబ్బందికి తమ విధుల పట్ల మరింత బాధ్యతాయుతమైన భావం, ఉత్సాహం కలగడమే కాకుండా, ఇతరులకు కూడా ఇది ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఈ చొరవలో భాగంగా శనివారం రోజున పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో సీపీ రష్మి పెరుమాళ్ విధుల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 10 మంది పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు ప్రత్యేక గిఫ్ట్ కిట్‌లను అందజేశారు. అనంతరం సీపీ వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం అవార్డులు ఇవ్వడం మాత్రమే కాదు , సిబ్బంది చేసిన నిష్కపటమైన ప్రయత్నాలను అసాధారణ సేవలను కొనియాడటమని అన్నారు. పోలీస్ శాఖలో అభినందించే సంస్కృతిని ప్రోత్సహించడం వల్ల నాయకత్వానికి, బలగానికి మధ్య బంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. ఇది ప్రతి ఒక్కరూ సమాజం కోసం మరింత బాధ్యతతో, ఒక అడుగు ముందుకు వేసి పనిచేయడానికి ప్రేరేపిస్తుందన్నారు. పోలీస్ బలగమే మన గర్వం -- మన సమాజమే మన బాధ్యత అని తెలిపారు. ప్రజలకు సమర్ధవంతంగా సేవ చేయడానికి 'సీపీ కనెక్ట్' చొరవ ద్వారా మరింత బలమైన, సమైక్య మరియు స్పందించే బృందాన్ని నిర్మించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు. ప్రతి నిజాయితీ గల సేవ అభినందనకు అర్హమైనదేనని, సీపీ కనెక్ట్ ద్వారా ప్రజారోగ్య, ప్రజా రక్షణ సేవల్లో అత్యుత్తమ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా... ఉత్సాహభరితమైన, జవాబు దారీతనం కలిగిన మరియు ప్రజల ఆధారిత పోలీస్ బలగాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాయపాల్, చేర్యాల, గజ్వేల్, రాజగోపాల్ పేట, చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మల్లేష్, ప్రశాంత్, వెంకటేష్, మహేష్, వెంకటేష్, సుధాకర్, ఆనంద్, రవిరాజు ,చంద్రమోహన్, స్వామి కానిస్టేబుళ్లు సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అడిషనల్ డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్ కిరణ్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ గౌడ్, ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగుపై జిల్లా టాస్క్ ఫోర్స్ దాడి

## 28 కిలోల గంజాయి స్వాధీనం: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, జూలై 18(సింగిడి):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా పర్యవేక్షణలో, తాండూర్ పోలీస్ అధికారులతో కలిసి శనివారం నిర్వహించిన సంయుక్త దాడిలో ఆశ్రమంలో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి, 36 గంజాయి మొక్కలు, సుమారు 28 కిలోల బరువు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు యాలాల మండలం గోవిందరావు పేట గ్రామ శివారులోని సర్వే నెం. 410లో ఆశ్రమం నిర్వహిస్తున్న జై శ్రీరామ్ గిరి (43) అనే వ్యక్తి తనతో పాటు సాధ్వి సంగం గిరి (45) సహకారంతో రహస్యంగా గంజాయి మొక్కలు సాగు చేస్తూ వాటిని వినియోగిస్తున్నట్లు సమాచారం అందింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, పంచుల, పోలీసు బృందంతో కలిసి ప్రణాళికాబద్ధంగా దాడి నిర్వహించారు. పోలీసు బృందం సంఘటన స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని పరిశీలించగా, ఆశ్రమ ప్రాంగణంలో అక్కడక్కడా పెంచిన 36 గంజాయి మొక్కలు గుర్తించారు. ఎక్సైజ్ అధికారుల ద్వారా అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించగా, వాటి ఎత్తు సుమారు 2 నుండి 8 అడుగుల వరకు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం మొక్కలను వేర్లతో సహా తొలగించి స్వాధీనం చేసుకోగా, వాటి మొత్తం బరువు సుమారు 28 కిలోలుగా నమోదైంది. సంఘటన స్థలంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నిర్వహించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం పంచనామా రూపొందించారు. ప్రాథమిక విచారణలో ఏ1 జై శ్రీరామ్ గిరి, మహారాజ్, వయస్సు 43 సంవత్సరాలు, స్వస్థలం సరోయి గ్రామం, రాజస్థాన్ రాష్ట్రం, ప్రస్తుతం గోవిందరావు పేట గ్రామం, యాలాల మండలం, ఏ2 సాధ్వి సంగం గిరి, సురేష్, వయస్సు 45 సంవత్సరాలు, స్వస్థలం జలావ్ గ్రామం, బసర్ మండి మండలం, రాజస్థాన్ రాష్ట్రం, ప్రస్తుతం గోవిందరావు పేట గ్రామం, యాలాల మండలం, గత కొంతకాలంగా గంజాయి వినియోగిస్తున్నట్లు, సుమారు ఏడాది క్రితం గోవిందరావు పేటలో ఆశ్రమం ఏర్పాటు చేసుకుని గంజాయి సాగు చేస్తునట్లు విచారణలో వెల్లడైంది. విచారణలో భాగంగా సర్వే నెం. 410లోని భూమి పప్పులాల్ కుమావత్, కుమావత్ పేరు పై నమోదై ఉన్నట్లు రెవెన్యూ అధికారుల ద్వారా నిర్ధారించారు. భూ యజమాని పప్పులాల్ కుమావత్‌ను కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసులోఏ1 : జై శ్రీరామ్ గిరి,ఏ2 : సాధ్వి సంగం గిరి,ఏ3 : పప్పులాల్ కుమావత్ (భూ యజమాని) పై ముగ్గురు నిందితులపై చీనాూాూష్ కింద యాలాల్ ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుల వద్ద నుండి 36 గంజాయి మొక్కలు (సుమారు 28 కిలోలు), ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ దాడిలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, తాండూర్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డి, యాలాల పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పంచ సాక్షులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం





## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జూలై 18(సింగిడి):** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినులకు యూనిఫామ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్కు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వశీ బడుల్లో ప్రతిష్టాత్మకంగా మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్య అందిస్తుందని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులతోపాటు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందించే సౌకర్యాలను, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పత్యా నాయక్, పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ పాండు, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ యాట గీత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శివలింగం, గుర్రం కేశవులు, మానయ్య, జగన్, కృష్ణ నాయక్, అలీమ్, ఫరీద్, కుమార్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఘటనా స్థలంలోనే 13 ఏళ్ల బాలుడు మృతి
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**జవహర్ నగర్, జూలై 18 (సింగిడి):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ పరిధిలోని శివనగర్లో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... దమ్మాయిగూడలోని శివనగర్‌లో మహమ్మద్ సిరాజ్ దంపతులు ఇద్దరు పిల్లలతో టైలరింగ్ పని చేసుకుంటూ నివసిస్తున్నారు. ఈ మేరకు శనివారం ఉదయం సిరాజ్ చిన్న కుమారుడు సుఫియాన్ (13) స్థానిక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. ఈ మేరకు శనివారం సుఫియాన్ ను స్కూల్లో దింపి రావడానికి పెద్ద కుమారుడు సైఫ్ సోదరున్ని స్కూటీపై దించి రావడానికి అని వెళు తుండగా మార్గ మధ్యలో లేబర్ అడ్డా వద్ద గుర్తుతెలియని ఇసుక లారీ అతివేగంగా నిర్లక్ష్యంగా స్కూటీని ఢీకొట్టడంతో సుఫియాన్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడు సెయింట్ ఆంథోనీ గ్రామర్ స్కూల్ విద్యార్థి. ప్రమాద సమయంలో సైఫ్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న జవహర్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రభాతవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 19-7-2026

# ఎడిటోరియల్

Editorial

## కాళేశ్వరం...ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !

దొంగలుపడ్డ ఆరు నెలలకు ... అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరించాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్ధరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷–రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది.

ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమీషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.

## 5 కోట్ల కేసులు... న్యాయం ఆలస్యమైతే అన్యాయమే

### ఫాస్ట్ ట్రాక్ - నైట్ కోర్టులు - పెండింగ్ భారాన్ని తగ్గించే మార్గాలు.!




దేశంలో ప్రస్తుతం 5 కోట్లకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక సామాన్యుడు న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కితే, తీర్పు వచ్చేసరికి 10–15 సంవత్సరాలు పడుతుంది. అప్పటికి వాది కానీ, ప్రతివాది కానీ ఉండకపోవచ్చు. ఇది న్యాయమా?

Justice delayed is justice denied అన్నారు. నిజమే. న్యాయం ఆలస్యమైతే అది న్యాయం కాదు, అది రెండో శిక్ష అవుతుంది.

**సమస్య ఏమిటి?**

**జడ్జిల కొరత:** మంజూరు అయిన పోస్టుల్లో 25% ఖాళీగా ఉన్నాయి
**వాయిదాల సంస్కృతి:** ఒక కేసు 50 సార్లు వాయిదా పడుతుంది.
**చిన్న కేసుల భారం:** చెక్ బౌన్స్, చిన్న గొడవల కేసులు కోర్టు సమయాన్ని తింటున్నాయి.
**పేదవాడి నిస్సహాయత:** లాయర్ ఫీజు కట్టలేక, వాయిదాకు రాలేక కేసు వదిలేస్తున్నాడు.

**పరిష్కారం - 4 అడుగుల సంస్కరణ**

**నైట్ కోర్టులు ం వీకెండ్ కోర్టులు:** ఉద్యోగులు, కూలీలు ఆఫీస్ తర్వాత హాజరయ్యేలా రాత్రి 7 నుండి 10 వరకు ప్రత్యేక కోర్టులు. చెక్ బౌన్స్, ట్రాఫిక్ కేసులకు ఇవి సరిపోతాయి.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులు:**
మహిళలపై దాడి, పోక్సో, సీనియర్ సిటిజన్ల కేసులకు 6 నెలల్లో తీర్పు తప్పనిసరి

**లోక్ అదాలత్ ం మధ్యవర్తిత్వం:** 80% సివిల్ కేసులు రాజీతో పరిష్కారం అవుతాయి. దీన్ని తప్పనిసరి ప్రీ-లిటిగేషన్ గా చేయాలి

**ఉచిత లీగల్ ఎయిడ్ బలోపేతం:** ప్రతి మండలంలో లీగల్ ఎయిడ్ క్లినిక్. పేదవాడికి నాణ్యమైన న్యాయవాది ప్రభుత్వమే ఇవ్వాలి. జడ్జిల ఖాళీలను 6 నెలల్లో భర్తీ చేయాలి

తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఫ్యామిలీ కోర్టులు, NRI కోర్టులు బాగా పని చేస్తున్నాయి. ఈ మోడల్ ను అన్ని జిల్లాలకు విస్తరించాలి. న్యాయం ఆలస్యమైతే అది న్యాయం కాదు, శిక్ష అవుతుంది-

కోర్టు అంటే భయం కాదు, భరోసా కావాలి. 5 కోట్ల కేసుల భారం తగ్గితేనే, ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది.



ఉక్కల్కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170.

## ఫుట్‌బాల్ క్రీడతో యువతలో శారీరక మానసిక వికాసం

### (జూలై 19న "జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవం" సందర్భంగా)

2026 ఫిఫా ప్రపంచ కప్ ప్రపంచవ్యాప్త క్రీడాభిమానులను ఉర్రూతలూగిస్తున్నది. ఫైనల్ మ్యాచ్ జూలై 19, 2026న అమెరికాలోని న్యూజెర్సీలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ మధ్య జరగనుంది. ఫుట్‌బాల్ సంచలనం మెస్సీ అభిమానులు ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. నిన్నటి "క్రిస్టియన్ రొనాల్డో", నేటి "లియోనెల్ మెస్సీ" ఫుట్‌బాల్ చరిత్రలో అత్యంత ఘనత సాధించిన ఇద్దరు ఆటగాళ్ళు. రొనాల్డో 970కి పైగా అధికారిక గోల్స్ చేసి అగ్రస్థానంలో ఉండగా, మెస్సీ ఇప్పటివరకు 919 గోల్స్ సాధించి కొనసాగుతున్నాడు. ఈ ఇద్దరు ఫుట్‌బాల్ ఆటగాళ్లను ఫుట్‌బాల్ అభిమానులు దేవుళ్ళుగా భావిస్తారు. లియోనెల్ మెస్సీని ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఎంతో ఆప్యాయంగా "లా పుల్గా (ది ఫ్లీ)", "లా పుల్గా అటోమికా (ది అటామిక్ ఫ్లీ)", "ది +ూూ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్)" అని పిలుస్తారు. మెస్సీకి ఉన్న కోట్ల అభిమానులు, క్లబ్‌లు, జట్లు, ప్రేమికులు ఇప్పటి వరకు 700కి పైగా ముద్దు పేర్లు పెట్టారు.



**జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవం:**

అమెరికా వ్యాప్తంగా క్రీడా, సాంస్కృతిక జీవితంలో అమెరికన్ ఫుట్‌బాల్ పోషిస్తున్న అపారమైన పాత్రను వేడుకగా జరుపుకోవడానికి, "జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవం" 2026 జూలై 19, ఆదివారం నాడు జరుగుతుంది. ఈ రోజును వివిధ దేశాల క్రీడాభిమానులు, క్రీడా సంఘాలు అనధికారికంగా నిర్వహిస్తాయి. ఇది అమెరికన్ శరదృతువు వారాంతాల క్రీడగా పేరొందింది. ఫుట్‌బాల్ ఆటగాళ్లు, మద్దతుదారుల మధ్య పెంపొందించే సామూహిక భావనకు నివాళి అర్పించడం జరుగుతోంది. జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవానికి ప్రాముఖ్యత పెరగడానికి కారణంగా ఉమ్మడి సంస్కృతిని, గేమ్ చుట్టూ ఏర్పడిన స్నేహాన్ని, ఈ క్రీడ యువ ఆటగాళ్లకు నేర్పే క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని చాటడమని తెలుసుకోవాలి.

**ఫుట్‌బాల్ క్రీడ యొక్క మూలం :**

స్థానిక ఫుట్‌బాల్ మ్యాచ్‌లను నిర్వహించడం, ఆట యొక్క అందాన్ని ప్రతిబింబించే కంటెంట్‌ను సృష్టించడం, ఆటగాళ్లకు, మద్దతుదారులకు పార్టీ ఇవ్వడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవాన్ని పాటించవచ్చు. "అమెరికన్ ఫుట్‌బాల్ పితామహుడు" అని పిలువబడే "వాల్టర్ క్యాంప్" (1859 - 1925), యేల్ విశ్వవిద్యాలయ అథ్లెటే కాకుండా కోచ్ కూడా. ఈ ఆట యొక్క అనేక ప్రాథమిక నియమాలకు ఈయన మార్గదర్శకత్వం వహించారు. 1800లలో, రగ్బీ, సాకర్ రెండూ ఆటలు అమెరికన్ ఫుట్‌బాల్‌కు మార్గం సుగమం చేశాయి, కానీ దీనిని 'గ్రిడైరన్' లేదా 'అమెరికన్ ఫుట్‌బాల్' అని కూడా పిలుస్తున్నారు.

**భారతదేశంలో ఫుట్‌బాల్ క్రీడ:**

"ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్" ఆధ్వర్యంలో, భారతదేశంలో ఈ క్రీడ స్థానిక స్థాయి నుండి అంతర్జాతీయ ర్యాంకింగ్‌ల వరకు, క్షేత్రస్థాయి భాగస్వామ్యం మరియు యువత అభివృద్ధిలో గణనీయమైన పెరుగుదలను చూస్తోంది. 2024 సర్వే ప్రకారం, భారతదేశ జనాభాలో 21 శాతం మంది, అంటే 30.5 కోట్ల మంది భారతీయులు ఫుట్‌బాల్ అభిమానులుగా ఉన్నారు. అస్సాం, గోవా, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఇది ఒక ప్రధాన క్రీడ.

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతూ, మానసిక వికాసానికి దోహదపడతాయి. మైదాన క్రీడలు ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి. శారీరక దృఢత్వం ఉన్న దేహంలో చురుకైన మెదడు ఉంటుందని తెలుసుకుందాం. ఫుట్‌భాల్ లాంటి క్రీడలతో శారీరక దృఢత్వం పెరగడం, జట్టు స్ఫూర్తి అలవడడం, క్రీడా స్ఫూర్తి మరింత బలోపేతం కావడం, జాతీయ భావన పెరగడం, పేరు ప్రఖ్యాతులు పొందడం, ఆర్థిక ఉద్యోగాల్లో రాణించడం లాంటి ప్రయోజనాలు ఉంటాయని గమనించి నేటి యువత వీడియో గేమ్స్ కాకుండా అవుట్‌డోర్ గేమ్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి. రేపటి తరానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించాలి.

ఆచార్య : మధుసూదన్ రెడ్డి బుర్ర
9949700037

## జనాభా ఒక్కటే కొలమానమైతే.. పన్నులు కట్టే పౌరుడి హక్కుల గతి ఏంది?

### రాజ్యాంగ నిబంధన 81 అసలు ముచ్చట.. తెరవెనుక నడుస్తున్న అధికారం ఆట!

కేంద్ర అధికార పక్షం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, దానితోటి వచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లు అసలుకు చేసేది ఒక్కటే పని. మనం ఏ ఏండ్ల జనాభా లెక్కలను తీసుకోవాలనేది ఇవి మారుస్తున్నాయి. ఇప్పుడున్న లోక్‌సభ స్థానాలు 1971 జనాభా లెక్కల ప్రకారమే అట్లే ఉంచారు. ఈ బిల్లుల మీద ఒక్కో నిబంధన చొప్పున, రాష్ట్రాల వారీగా, పక్షాల వారీగా పంచాయితీ నడవబోతోంది. మూడింట రెండు వంతుల బలాన్ని చూపెట్టడానికి పక్షాలలో చీలికలు వస్తున్నాయి. ఏ జనాభా లెక్కలను వాడాలి, ఎవరి తలకాయలను లెక్క పెట్టాలని ప్రతి ఒక్కరూ కొట్లాడుకుంటున్నారు. ఓట్లు ఎటు పడ్డా గాని, అసలు ముచ్చటను తేల్చే ఆ ఒక్క వాక్యం గురించి మాత్రం ఎవ్వరూ మాట్లాడట్లేదు. దేశ రాజకీయాలలో రాబోయే ఈ పెద్ద లొల్లికి కారణం రాజ్యాంగంలో ఉన్న నిబంధన 81. మొత్తం స్థానాల సంఖ్యను పెంచి, దానంతట అదే నియోజకవర్గాల విభజన మొదలయ్యేటట్టు దీన్ని మార్చాలని కేంద్ర అధికార పక్షం అనుకుంటోంది. నిబంధన 81 లోని ఉపనిబంధన (2)(ఖ) ఏం చెప్తోందంటే: ప్రతి రాష్ట్రానికి ఇచ్చే స్థానాల సంఖ్యకు, ఆ రాష్ట్ర జనాభాకు ఉన్న నిష్పత్తి, సాధ్యమైనంత వరకు అన్ని రాష్ట్రాలకు ఒక్కటే తీరుగా ఉండాలి. అసలైన యంత్రం ఇదే. పక్షాలన్నీ కొట్లాడుకుంటున్న ఉపనిబంధన (3) అనేది ఉత్త ముచ్చట మాత్రమే --- అది జనాభా అనే పదం ఏ ఏండ్ల జనాభా లెక్కలకు వర్తిస్తుందో చెప్తుంది అంతే.

గడిచిన 75 ఏండ్లలో మనం నిజంగా దేన్ని మార్చామో ఒక్కసారి చూడండి. 42వ, 84వ, 87వ సవరణలు. ఇవన్నీ ఉత్తిగ ఉపనిబంధన (3) కిందికి పోయి జనాభా లెక్కల ఏండ్లను మాత్రమే మార్చాయి. ఉపనిబంధన (2)(ఖ) జోలికి ఎవ్వరూ పోలేదు. ఇప్పుడు సభ ముందున్న బిల్లు కూడా అదే పని చేస్తోంది. ఒక పదం అర్థం కోసమే మనం ఒక పెద్ద రాజ్యాంగ యుద్ధానికి తయారవుతున్నాం. ఇక్కడ తిరకాసు పదంతోటి లేదు, నిబంధనతోటి ఉన్నది. నిబంధన 81 ఉత్త జనాభా అని మాత్రమే చెప్పట్లేదు. ఆ జనాభా --- ఇంకేమీ వద్దు --- సభలో ఒక రాష్ట్రం గొంతుకను తేలుస్తుందని చెప్తోంది. అది అట్లే ఎందుకు ఉండాలి? అసలు సభ ఎందుకోసం ఉన్నదో కాడెల్లి ప్రారంభిద్దాం. దాని మొదటి అధికారం 'ధన నిధిపై అధికారం'. సభ ఒప్పుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా వసూలు చేయలేదు, ఖర్చు పెట్టలేదు. ఆ పనిలో ఉన్న రెండు భాగాలను --- అంటే పైసలు ఎట్లా వస్తున్నాయి, ఎక్కడికి పోతున్నాయి అనే ముచ్చటను నిశితంగా చూడడమే సభ ముఖ్యమైన




పని. దీనిలో మొదటి భాగానికి అంటే ఖర్చు పెట్టే దానికి జనాభా అనేది ఒక సరైన కొలమానమే. ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రానికి ఎక్కువ బడులు, ఎక్కువ బువ్వ గింజలు కావాల్సి వస్తాయి.

కానీ ఇది ఒక్క వైపు ముచ్చట మాత్రమే. లెక్కల పుస్తకంలో రెండో వైపు చూస్తే, ఆ నిధిని నిజంగా ఎవరు నింపుతున్నారు అనే ప్రశ్న వస్తుంది, అక్కడ జనాభా అనేది సరైన కొలమానం కాదు. 2022-23 మరియు 2025-26 నడుమ, మహారాష్ట్ర దేశం మొత్తం అమ్మకపు పన్నులలో సగటున 21.7 శాతం పైసలను ఇచ్చింది, కానీ దేశ జనాభాలో దాని వాటా కేవలం 9.1 శాతం మాత్రమే. కర్ణాటక 8.8 శాతం పన్ను ఇస్తూ, 4.8 శాతం జనాభాను కలిగి ఉన్నది. తమిళనాడు 8.8 శాతం పన్ను ఇస్తూ, 5.5 శాతం జనాభాను కలిగి ఉన్నది. ఇప్పుడు దీన్ని ఇంకో తీరుగా చూడండి. ఉత్తరప్రదేశ్ దేశంలో 17.1 శాతం జనాభాను కలిగి ఉండి, 6.7 శాతం పన్నును ఇస్తోంది. 11 మంది భారతీయులలో ఒక్కడుండే బిహార్, పన్నులలో 1.9 శాతం మాత్రమే ఇస్తోంది. అందుకే, కేంద్రం పైసలు ఎట్లా వసూలు అవుతున్నాయి, ఎట్లా ఖర్చు అవుతున్నాయి అని కనిపెట్టడానికే సభ ఉన్నది. దాని రూపం కేవలం ఖర్చు పెట్టే వైపునే చూపెడుతోంది. ఆదాయాన్ని ఇచ్చే వైపును --- అంటే దాని సొంత బాధ్యతలో సగం భాగాన్ని --- సున్నా లెక్క చూస్తున్నారు. లెక్కల పుస్తకంలో ఒక వైపు ఉన్నదానికి సర్వస్వం దొరుకుతుంటే, ఇంకో వైపు ఉన్నదానికి ఏమీ దక్కకపోవడం ఎందుకు?

ఒకవేళ అట్లా కాకుండా ఉంటే ఎట్లుంటుందో ఊహించుకోండి. నిబంధన 81(2)(ఖ) స్థానాల కేటాయింపును కేవలం ఒక్క ముచ్చట మీద కాకుండా, సమాన ప్రాధాన్యత ఉన్న రెండు అంశాల మీద ఇచ్చి ఉంటే: రాష్ట్ర జనాభా వాటా, జాతీయ పన్నుల నిధికి ఆ రాష్ట్రం ఇచ్చే వాటా. నేను 2026 నాటి జనాభా అంచనాను, గత నాలుగేండ్ల అమ్మకపు పన్నుల సగటును సగం-సగం నిష్పత్తిలో తీసుకొని లెక్కలు వేశాను. దాని ప్రకారం లోక్‌సభ స్థానాల చిత్రం ఇట్లా మారుతుంది. మహారాష్ట్ర ఇప్పుడున్న 48 స్థానాల నుండి 84 స్థానాలకు పెరుగుతుంది, ఉత్తరప్రదేశ్ 80 స్థానాల నుండి 65 స్థానాలకు తగ్గుతుంది. గుజరాత్ 26 నుండి 39 స్థానాలకు పెరిగితే, కర్ణాటక 28 నుండి 37 స్థానాలకు పెరుగుతుంది. పశ్చిమ బెంగాల్ 32 స్థానాలు, తెలంగాణ 19 స్థానాలు అట్లే ఉంటాయి. కేరళ, ఆంధ్రప్రదేశ్ తమ స్థానాలను కోల్పోతాయి, తమిళనాడుకు మాత్రం ఇప్పుడున్న 39 స్థానాలే అట్లే ఉంటాయి. గతంలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ సవరణల తీరుగానే, ఇప్పుడు తెస్తున్న సవరణ కూడా నిబంధన 81 లోని ఉపనిబంధన (3) ని మాత్రమే కదుపుతోంది, ఇది ఏ జనాభా లెక్కలను వాడాలో చెప్తుంది అంతే. కానీ రాష్ట్ర జనాభాకు, దాని ప్రాతినిధ్యానికి నడుమ ఉన్న బంధాన్ని తేల్చే ఉపనిబంధన (2)(ఖ) జోలికి ఎవ్వరూ పోవట్లేదు.

ఈ నూతన ప్రతిపాదిత లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలిస్తే, ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యలో ఎలాంటి మార్పు ఉండదు. జనాభాను మరియు పన్నుల వాటాను సమానంగా తీసుకొని లెక్కలు కట్టినప్పుడు, తెలంగాణ తన ఉనికిని నష్టపోకుండా ఇప్పుడున్న 19 స్థానాలను స్థిరంగా కాపాడుకోగలుగుతుంది. ఈ లెక్కల కెల్లి మనకు తెలిసే ముచ్చట ఏందంటే, ఇది కేవలం దక్షిణాది రాష్ట్రాల కథ మాత్రమే కాదు. దీనిలో అందరికంటే ఎక్కువ లాభపడేది మహారాష్ట్ర, అందులోనూ ఎక్కువ భాగం ముంబై ఇచ్చే పన్నుల వల్లే వస్తోంది. ఇది విలువ పుట్టే చోటు కంటే, కంపెనీల పెద్ద కార్యాలయాలు ఉన్న చోటు కావడం వల్ల వచ్చే తేడా కావచ్చు. గుజరాత్, హర్యానా కూడా స్థానాలను గెలుచుకుంటాయి, కేరళ, ఆంధ్రప్రదేశ్ నష్టపోతాయి. ఏ నిజాయితీ ఉన్న సూత్రం అయినా వీటన్నింటినీ లెక్కలకి తీసుకోవాలి: మీరు ఏ పన్నును కొలుస్తున్నారు, పెద్ద కార్యాలయాల ప్రభావాన్ని ఎట్లా సరిచేస్తున్నారు, ఈ గంపలో ఇంకా ఏమేమి ఉండాలి --- మానవ వికాసం, పర్యావరణం, అవసరాలు లాంటివి. మనం చేయాల్సిన అసలైన వాదన ఇదే.

ఇది ధనిక రాష్ట్రాలు ఓట్లను కొనుక్కోవడానికి ఇచ్చే ప్రతిపాదన కాదు. ఇది పౌరుడి ఓటు హక్కును వారి పన్ను రశీదుతో ముడిపెట్టదు. ప్రతి ఒక్క మనిషి ఓటు పూర్తిగా సమానమే. నియోజకవర్గాల పునర్విభజన అనేది ఒక్కరి ఓటు ముచ్చట ఎన్నడూ కాదు. ఇది ఉమ్మడి సమాఖ్యలలో ఒక రాష్ట్రం యొక్క మొత్తం బలం గురించి, ఏ సమాఖ్య కూడా కేవలం తలకాయల లెక్కల మీద మాత్రమే నడవలేదు. రాజ్యసభ దీనికి సమతుల్యతను తేవడానికి పెట్టారు, కానీ మనం అక్కడ కూడా స్థానాలను జనాభా లెక్కల ప్రకారమే ఇచ్చేసాము --- అందుకే అది అసమతుల్యతను ఆపడానికి బదులు ఇంకా పెంచుతోంది. దీన్ని ఎట్లా చేయాలో మనకు ముందే ఎరుకే. ఆర్థిక సంఘం కేంద్ర పన్నులను కేవలం ఒక్కటే ప్రాతిపదికన పంచదు. అది జనాభా, వైశాల్యం, ఆదాయ దూరం, అడవుల విస్తీర్ణం, జనాభా పనితీరు, పన్ను ప్రయత్నం లాంటి ఎన్నో అంశాలను లెక్కలకి తీసుకుంటుంది. పైసలను పంచుకోవడానికి ఇన్ని ముచ్చటల కలయిక సరైనదైనప్పుడు, అధికారాన్ని అంటే స్థానాలను పంచుకోవడానికి మాత్రం కేవలం ఒక్క మొరటు సంఖ్య అంటే జనాభా మాత్రమే ఎట్లా సరైనదవుతుంది? ఎందుకు?

ఆ ప్రాతిపదికను మార్చండి, అప్పుడు మిగిలిన మార్పులన్నీ చూడండి. నియోజకవర్గాల పునర్విభజనలో స్థానాలను కాపాడుకోవడానికి ఏ ముఖ్యమంత్రి ఇండ్లలో ఎక్కువ మంది పిల్లలను కనమని అడగాల్సిన అవసరం ఉండదు, లేదా పిల్లల కోసం ప్రోత్సాహక పథకాలను ఆలోచించాల్సిన అవసరం లేదు. రాష్ట్రాల మధ్య వలసలు అనేది ఒక ముప్పుగా లేదా ద్వేషంగా మారడం ఆగిపోతుంది --- ఎందుకంటే ఏ కూలీ ఎక్కడికి వలస పోయినా, అతను ఆ రాష్ట్రానికే పన్నులు కడతాడు. ఇప్పుడున్న లెక్కలలో ఒక వింతైన నిజం దాగి ఉన్నది: మహారాష్ట్ర, కర్ణాటక కడుతున్న పన్ను ఆదాయంలో ఎక్కువ భాగం, ఇప్పుడు జనాభా పరంగా స్థానాలను గెలుచుకోవడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీల వల్లే వస్తోంది, కానీ వాళ్ళు ఇప్పటికీ తాము వదిలిపెట్టిన సొంత ఊర్ల జనాభాలోనే లెక్కించబడుతున్నారు. 50 ఏండ్ల కెల్లి మనం ఏ జనాభా లెక్కలను వాడాలనే దాని మీదే కొట్లాడుకుంటున్నాం. మనం సభ సమయాన్ని, ఒక రాజ్యాంగ సవరణను కేవలం ఉపనిబంధన (3) లోని ఒకే ఒక్క పదం అర్థం కోసం, ఎన్నో పక్షాల పంచాయితీలతోటి వృథా చేయబోతున్నాం. దీనికి బదులు ఉపనిబంధన (2)(ఖ) ని మార్చండి. మన పొరపాటు అక్కడే ఉన్నది. మనం ఏ ఏండ్ల జనాభాను లెక్కిస్తున్నామనే దానిలో కాదు, గడిచిన 75 ఏండ్లలో ఎవ్వరూ అడగడానికి కూడా ఆలోచించని ఆ నాలుగు పదాలలో ఉన్నది: జనాభా, మరేమీ కాదు.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



## విద్యారంగానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

### ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



**పెద్దపల్లి, జూలై 18(సింగిడి):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. రూ. 2.55 కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో ఆరు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ బడులను ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. బొంపెల్లి-తెనుగుపల్లి మధ్య రూ. 50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు.

## రామగుండంలో మైనింగ్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలి

### ఎంపీకి డీవైఎఫ్ఐ వినతి




**గోదావరిఖని, జూలై 18(సింగిడి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మైనింగ్ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. శనివారం గోదావరిఖనిలో ఎంపీని కలిసిన డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, జిల్లా నాయకులు మొగిలిచర్ల సురేష్, వీర సూర్య ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

## ఖనిలో ఫుడ్ సేఫ్టీ దాడులు

### 25 కిలోల వాడిన వంటనూనె స్వాధీనం



**గోదావరిఖని, జూలై 18(సింగిడి):** గోదావరిఖని పట్టణంలోని ఓ స్నాక్స్ తయారీ యూనిట్‌లో నాసిరకం, పదేపదే వినియోగించిన వంటనూనెతో చిప్స్ తయారు చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. రాజీవ్ నగర్‌లోని ఓ స్నాక్స్ తయారీ యూనిట్‌లో చిప్స్ తయారీకి వాడిన వంటనూనెను పదేపదే వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ టెస్టింగ్ మీటర్‌తో పరీక్షించగా నూనె నాణ్యత నిర్దేశిత ప్రమాణాలను మించిందని తేలింది. దీంతో 25 కిలోల వాడిన వంటనూనెను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేయడంతో పాటు, ఆ నూనెతో తయారు చేసిన చిప్స్‌ను ధ్వంసం చేశారు. ఆహార నమూనాలను రాష్ట్ర ప్రయోగశాలకు పంపారు , నివేదికల ఆధారంగా అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వి. అంకిత్ రెడ్డి వెల్లడించారు.




## రాష్ట్రంలో రాబోయేది..

# బిజెపి ప్రభుత్వమే

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి సర్కార్ అని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జి నిర్మల దేవి అన్నారు. శనివారం జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో జమ్మికుంట బిజెపి మండల అధ్యక్షుడు దొంతర వేన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని ఆమె జోష్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని ప్రజల చూపు బిజెపి ప్రభుత్వం వైపు ఉందని రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ సారథ్యంలో ఎక్కువ స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. దేశానికి నరేంద్ర మోడీ సేవలు అవసరమని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆమె పేర్కొన్నారు.

*– జమ్మికుంట, జులై 18 (సింగిడి):*

### హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ఇసుక కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### బిజెపి కార్యవర్గ సమావేశంలో మహిళా మోర్చా నేత నిర్మలాదేవి

**మానేరు చెంత... ఇసుకకు చింత...**

సముద్రాన్ని తలాపున పెట్టుకుని చాప దూపకు ఏడ్చినట్లు మానేరు పరివాహక ప్రాంతమైన జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక దొరకక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని నిర్మల దేవి అన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూనే సరైన సమయంలోపల ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తూ ఇసుక దొరకకుండా చేయడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు అధికారులు స్పందించి ఇసుకకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఇసుక కొరత సృష్టించడం వల్ల రెండు వేల రూపాయలకు దొరికే ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక బ్లాక్ మార్కెట్లో 8000 రూపాయలకు ఇసుకను కొనుక్కునే దుస్థితి ఏర్పడుతుందని ఆమె తెలిపారు.

**బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం**
**– మండల అధ్యక్షుడు దొంతర వేన రమేష్ యాదవ్**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల తోపాటు వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం నిరంతరం కష్టపడి పని చేస్తామని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తామని బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి నిర్మలా దేవి మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు నాగంపేట సర్పంచ్ కీడు కుమార్ మాజీ ఎంపిటిసి గంద్రపల్లి రావుల సంపత్ జగ్గయ్య పల్లె సర్పంచి గట్టు వీరన్న హేమలత నాగంపేట ఉపసర్పంచ్ ఎంగల సుమలత లింగమూర్తి వార్డు సభ్యులు గాండ్ల రమా శ్రీనివాస్ శెట్టి హరీష్ బండారి శ్రీనివాస్ మల్లేశం మాజీ వార్డు సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు భూత అధ్యక్షులు బిఎల్ఎ లు శక్తి కేంద్రం ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

### ఆదిత్య ఆసుపత్రి సేవలు అభినందనీయం

### కోరపల్లి సర్పంచ్ మధుసూదన్




**జమ్మికుంట, జులై 18 (సింగిడి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జమ్మికుంట ఆదిత్య అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం కోరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహిపాల్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న మానసిక ఒత్తిడి గుండె జబ్బులు, క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశు భ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉపసర్పంచ్ బక్కతట్ల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ ఆసియా,ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్‌వోలు రఫిక్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, సుచిత్ర, శిల్ప, శృతి, రమేష్, సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టపగలే ఒంటరి మహిళపై దాడి

### భయాందోళనకు గురైన కనగర్తి గ్రామస్తులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు



**జమ్మికుంట, జులై 18 (సింగిడి):** ఇల్లందకుంట మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన రామిడి లక్ష్మి అనే మహిళా ఒంటరిగా ఇంట్లో వున్న సమయంలో పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఆమె మరిది రామిడి రాజిరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం సమయం లో బాధితురాలు ఇంట్లో వున్న సమయం లో కిరాయి గుండాల తో దాడి చేశారు. ఆమె నివాసం ఉంటున్న మొదటి అంతస్తుకు పోయి అక్కడ వున్న సీసీ కెమెరా లను ధ్వంసం చేసి, ఇంటి తాళం పగలగొట్టి అక్రమంగా ఇంట్లోకి వచ్చిన శబ్దం రావడంతో కింద ఇంటిలో ఉన్న లక్ష్మి పైకి వెళ్లి తాళం ఎందుకు పగుల కొట్టారు అని ప్రశ్నించగా అక్కడ వున్న రాజి రెడ్డి, అతని అనుచరులు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, దూర్భాష లాడుతూ దాడి చేసి నీకుటుంబాని చంపేస్తామని బెదిరించారని బాధితురాలు తెలిపింది. గతంలో కూడా ఈ గుండాలు తమ ఇంటి వద్దకు వచ్చి తన కుటుంబ సభ్యులను బెదిరించారని,అప్పుడు కూడా సిసి కెమెరాలో రికార్డయిన వాటిని సమర్పిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశామని కానీ ఎందుకో పోలీసులు వారి పైన కేసు నమోదు చేయలేదని బాధితురాలు పేర్కొంది. రాజిరెడ్డి మరియు అతను తీసుకువచ్చిన గుండాలతో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు లక్ష్మి విజ్ఞప్తి చేసింది. మాఫియా తరహాలో ఒకేసారి ఇంటిపై దాడి చేసి వీరంగం సృష్టించడంతో గ్రామంలోని ప్రజలు భయాందోళన చెందారు. ఈ విషయంపై ఎస్ఐ క్రాంతికుమార్ను వివరణ కోరగా ఇరువర్గాలకు చెందినవారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మనిషిని మూర్ఖంగా మార్చేది మూఢ నమ్మకం






### మూఢ నమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

### డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్

**జమ్మికుంట, జులై 18 (సింగిడి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13,14 వార్డులలో గత రెండు నెలల నుండి నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) వార్డులలో చేతబడి, బాణామతి జరుగుతుందని కీడు సోకిందని వార్డ్ ప్రజలందరూ పట్టణం విడిచి జమ్మికుంట పట్టణ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం పట్టణంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం శనివారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ సారథ్యంలో ఆబాది జమ్మికుంట 13,14 వార్డులలో గడప గడపకు చేతబడి ,బాణామతి వంటి మూఢ నమ్మకాల పై అవగాహన కల్పించిన వైద్య బృందం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషి లాగ ఉండ నివ్వదని అందుకే ప్రజలందరూ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగిందని పేర్కొన్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వార్డ్ కూడలి వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ గారు, మున్సిపల్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ కార్తీక్, డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సదానందం సూపర్వైజర్ సదానందం,ఏఎన్ఎం లు సరళ,మంజుల,రాధ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఆశా కార్యకర్తలు,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ పేరెంట్స్ సమావేశం






**జమ్మికుంట, జులై 18 (సింగిడి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం టీచర్స్ తల్లిదండ్రుల సమావేశము సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు 25 మంది హాజరై వారి వారి సందేశాలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ పాఠశాల గత విద్యా సంవత్సరం 47 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో 48 మంది విద్యార్థులు ఉన్నారని వారు కూడా 100% ఉత్తీర్ణత సాధించడానికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రమం తప్పకుండా పాఠశాలకి పంపించాలని పాఠశాలలో నేర్పించిన పాఠ్యాంశాలను ఇంటి దగ్గర కూడా పరిశీలించాలని తల్లిదండ్రులను కోరడం జరిగినది. ఈ సంవత్సరం 2026-27 విద్యా సంవత్సరంలో 45 అడ్మిషన్స్ సేకరించామని మే నెలలో బడిబాట కార్యక్రమంలో గ్రామ గ్రామానికి ఇంటింటికి వెళ్లి అడ్మిషన్లను నమోదు చేయడం జరిగినదని, అలాగే జమ్మికుంట ఇతర ప్రాంతాలు ప్రైవేట్ పాఠశాలల నుండి కూడా 11 అడ్మిషన్లను నమోదు చేయడం జరిగిందని, ఇంకనూ ఆగస్టు చివరి వరకు మరి 20 అడ్మిషన్ల వరకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని నిడిదొడ్డి శృతి తయారుచేసిన జీవశాస్త్ర కృత్యాన్ని విజేత తల్లిదండ్రుల ముందు ప్రదర్శించగా వారు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్, ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యనారాయణ, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, రాధికా రాణి, ఎం. ఐలయ్య, డి. పరమేశ్వర్, స్రవంతి, దేవేందర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## 18వ ఈషా గ్రామోత్సవం క్రీడాపోటీలు ప్రారంభం

- 21 గ్రామాల నుంచి 32 జట్లు పాల్గొనగా..

### క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని అతిథుల పిలుపు



**కరీంనగర్, జులై18(సింగిడి):** మనకొండూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (జెడ్పీబీహెచ్ఎస్) వేదికగా 18వ ఈషా గ్రామోత్సవం--2026 సందర్భంగా నిర్వహిస్తున్న పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకర జీవనశైలి, ఐక్యత, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈషా ఫౌండేషన్ ఈ క్రీడా మహోత్సవాన్ని నిర్వహిస్తోంది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అటవీ అధికారి సిరికొండ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు విశిష్ట స్థానం ఉందని, యువత క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేక అతిథి, మనకొండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీలత మాట్లాడుతూ నిజాయితీ, నిష్పక్షపాతతతో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ వాలీబాల్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి. లక్ష్మణ్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు డి. రాధాకృష్ణ రెడ్డి, మనకొండూర్ సర్పంచ్ తలపల్లి వర్షిణి గౌడ్, జెడ్పీబీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, గ్రావ్టన్ మోటార్స్ ప్రతినిధి సందీప్ తదితరులు పాల్గొన్నారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన అనంతరం క్రీడాకారులతో క్రీడాస్ఫూర్తి ప్రతిజ్ఞ చేయించి, పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. క్లస్టర్ స్థాయి ఈ పోటీల్లో 21 గ్రామాల నుంచి 22 పురుషుల వాలీబాల్ జట్లు, 6 గ్రామాల నుంచి 10 మహిళల త్రోబాల్ జట్లు పాల్గొనగా, మొత్తం 32 జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికితీసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలనే ఈషా గ్రామోత్సవం లక్ష్యాన్ని ఈ పోటీలు ప్రతిబింబించాయి. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అతిథులు, అధికారులు, పాఠశాల యాజమాన్యం, గ్రావ్టన్ మోటార్స్, వాలంటీర్లు, క్రీడాకారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈషా ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

### తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే

## విద్యార్థుల ప్రగతి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూలై 18(సింగిడి):** విద్యార్థుల విద్యా ప్రగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. తుర్కల మద్దికుంట ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్--టీచర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను రానున్న ఆరు నెలల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్--టీచర్ సమావేశాలకు హాజరై పిల్లల చదువుపై పర్యవేక్షణ వహించాలని సూచించారు.

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**పెద్దపల్లి, జూలై 18(సింగిడి):** ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెండింగ్ సంక్షేమ నిధుల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణ శ్రీ, ఆర్డీవోలు బి. గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్, ఏసీపీ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 19-7-2026



# గ్రామీణ విద్యార్థినుల కోసం..

# ప్రత్యేక యూపీఎస్సీ శిక్షణ ప్రారంభం

### ఆల్ఫోర్స్ మహిళా కళాశాలలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

### క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయమంత్రం

### నిపుణులు ఆల్ఫోర్స్ కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి

**కరీంనగర్, జూలై 18(సింగిడి):** ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన అమిగోస్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌పై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అమిగోస్ అకాడమిక్ డైరెక్టర్ మధుసూదన్, 1993 బ్యాచ్ అస్సాం--మేఘాలయ కేడర్‌కు చెందిన పదవీ విరమణ పొందిన ఐపీఎస్ అధికారి జి.హెచ్.పీ. రాజు, అమిగోస్ శిక్షకుడు వినీల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందిస్తే అత్యున్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శిక్షణ, ఉద్యోగావకాశాల కార్యక్రమాలతో పాటు క్యాట్, మ్యాట్, జీమ్యాట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని, ఈ విద్యాసంవత్సరం నుంచి యూపీఎస్సీ కోచింగ్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా తీర్చిదిద్దడమే ఆల్ఫోర్స్ లక్ష్యమని పేర్కొన్నారు. వినీల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. భారత పరిపాలనా సేవ, భారత పోలీసు సేవ వంటి అఖిల భారత సేవలు ప్రజాసేవతో పాటు దేశాభివృద్ధికి కీలకమైన అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. మధుసూదన్ మాట్లాడుతూ, వైఫల్యాలను విజయానికి మెట్లుగా భావించి ప్రతి అపజయం నుంచి పాఠాలు నేర్చుకుంటూ పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. డిగ్రీ స్థాయి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించడం సాధ్యమేనని అన్నారు. పదవీ విరమణ పొందిన ఐపీఎస్ అధికారి జి.హెచ్.పీ. రాజు మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ పరీక్షా విధానం, పాఠ్యాంశాలు, ప్రిపరేషన్ వ్యూహం, సమకాలీన అంశాలు, ప్రతికూల మార్కుల విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. నిజాయితీ, నిబద్ధత, విలువలతో కూడిన ప్రజాసేవే సివిల్ సర్వెంట్‌కు ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యం, స్వీయ క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధన, స్థిరమైన కృషి విజయానికి కీలకమని చెప్పారు. ఇతరులతో పోల్చుకోవడం కంటే తమతో తామే పోటీపడే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిత్వం కంటే మంచి నడవడిక, సమస్యల పరిష్కార నైపుణ్యం, రచనా సామర్థ్యం ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ప్రధాన పరీక్షల్లో సమాధానాలను సమర్థంగా రాయాలంటే నిరంతర రచనా సాధన అవసరమని వివరించారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు అతిథులు సమాధానాలు ఇచ్చారు. సివిల్ సర్వీసెస్‌ను కేవలం ఉద్యోగంగా కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యే ప్రజాసేవా అవకాశంగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థినుల్లో సివిల్ సర్వీసెస్ పట్ల అవగాహనతో పాటు నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

## సోనం వాంగ్‌చుక్‌తో చర్చలు జరిపి దీక్ష విరమింపజేయాలి

### డీటీఎఫ్ డిమాండ్

### కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి

**భూపాలపల్లి బ్యూరో, జూలై 18(సింగిడి):** దేశ రాజధాని ఢిల్లీలో నిరాహార దీక్ష కొనసాగిస్తున్న సామాజిక కార్యకర్త, శాస్త్రవేత్త సోనం వాంగ్‌చుక్‌తో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి ఆయన దీక్షను విరమింపజేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అశోక్, ప్రధాన కార్యదర్శి ఏ. తిరుపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు పాలకులు జవాబుదారీగా ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వైఫల్యం కారణంగానే నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, దీనివల్ల పలువురు అమాయక విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని వారు ఆరోపించారు. ఇటువంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోనం వాంగ్‌చుక్ చాలా రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో లోక్‌పాల్ బిల్లు కోసం అన్నా హజారే చేపట్టిన నిరాహార దీక్ష సందర్భంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశానికి శాస్త్రవేత్తగా, పర్యావరణ పరిరక్షకుడిగా విశేష సేవలు అందించిన సోనం వాంగ్‌చుక్ ఆందోళనను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని, ఆయన న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి నిరాహార దీక్షను విరమింపజేయాలని డీటీఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి స్పెషల్ లోక్ అదాలత్

### న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ

### కక్షిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి జీవన్‌కుమార్



**భూపాలపల్లి బ్యూరో, జూలై 18 (సింగిడి):** బ్యాంకులు, చిట్‌ఫండ్ సంస్థల లావాదేవీలకు సంబంధించిన చెక్ బౌన్స్ (ఎన్.ఐ. యాక్ట్) కేసులను త్వరితగతిన, పరస్పర అవగాహనతో పరిష్కరించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్ మాట్లాడుతూ, కోర్టు విచారణలకు ప్రత్యామ్నాయంగా లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కేసులను పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు, చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీతో పరిష్కరించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అలాగే, నవంబర్ 21న మరోసారి స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ప్రకటిస్తూ, మరింత మంది బాధితులు, సంబంధిత పక్షాలు పాల్గొని ప్రయోజనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ప్రభుత్వ న్యాయవాది బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. సురేష్ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఐ. శివకుమార్, న్యాయవాదులు కే. చిరంజీవి, కే. కవిత, సంగెమ్ రవీందర్, నేహాల్, డి. ప్రవీణ్, రవికుమార్, జి. ప్రియాంక, వి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం పీహెచ్‌సీలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి

### ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు తప్పవు

### టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

**మహాముత్తారం, జూలై 18 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో సరైన వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు రాత్రింబవళ్లు పొలాల్లో పనిచేస్తూ పాము, తేలు కాట్లకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అలాంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్యం అందకపోతే ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. వైద్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పీక కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు పాల్గొన్నారు.



## ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సాహం

### ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించండి

### వచ్చే వారం నుంచి గ్రామ సభలు నిర్వహించాలి

### కూరగాయలు, పంటల వారీగా సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జూలై 18(సింగిడి):** జిల్లాలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో వచ్చే వారం నుంచి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్ పర్యటనకు రానున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎల్ నినో పరిస్థితులు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, భూగర్భ జల శాఖ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు అత్యవసర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న చర్యలు, లోటు వర్షపాతం, మండలాల వారీగా సాగవుతున్న పంటలు, నేల స్వభావం, భూగర్భ జలాల పరిస్థితి, వర్షపాతం, రైతుల వివరాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపిన రైతుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో కూరగాయలు, పండ్ల తోటల సాగును విస్తరించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. కూరగాయల సాగుకు అనువైన మండలాలను గుర్తించి, ప్రభుత్వ రాయితీ పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని రైతులకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ సభల్లో గ్రామాల వారీగా సాంప్రదాయ పంటల వివరాలను నమోదు చేయడంతో పాటు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు సూచనలు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, భూగర్భ జలశాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో పాల్గొన్న మేయర్

### శిబిర కార్యాలయంలో బూత్ స్థాయి అధికారుల సమక్షంలో వివరాల నమోదు



**కరీంనగర్, జూలై18(సింగిడి):** నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శనివారం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తన శిబిర కార్యాలయంలో 67వ పోలింగ్ కేంద్రానికి చెందిన బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) సమక్షంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ దరఖాస్తులో తన వ్యక్తిగత వివరాలను నమోదు చేశారు. అనంతరం వాటిని డిజిటల్ విధానంలో ధ్రువీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేయించుకోవాలని కోరారు. ఓటరు జాబితా తప్పులులేకుండా రూపొందేందుకు ప్రజలందరూ ఎన్నికల సంఘానికి సహకరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని అన్నారు. కార్యక్రమంలో 67వ పోలింగ్ కేంద్రం బూత్ స్థాయి అధికారి, జీపీఓ పరశు రాములు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు రూ.90 లక్షల టోకరా

### ఇద్దరు నిందితుల అరెస్ట్..

### కీలక పత్రాలు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 18 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన మిర్చి రైతులను అధిక ధరలు ఇప్పిస్తామని నమ్మించి సుమారు రూ.90 లక్షల మేర మోసం చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. మల్లేష్ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, గత జూన్ నెలలో రంగాపూర్ గ్రామంలో ఫర్టిలైజర్ షాప్ నిర్వహిస్తున్న ఏ-4 నిందితుడు, మరో ముగ్గురు నిందితులతో కలిసి గ్రామంలోని మిర్చి రైతులను సంప్రదించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే భట్టికి రూ.2,000 నుంచి రూ.4,000 వరకు అదనంగా చెల్లిస్తామని నమ్మబలికి రైతుల నుంచి సుమారు రూ.1.20కోట్ల విలువైన మిర్చిని కొనుగోలు చేశారు. అయితే రైతులకు కేవలం రూ.30 లక్షలు మాత్రమే చెల్లించి, మిగిలిన రూ.90 లక్షలు చెల్లించకుండా మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మిర్చి బస్తాలను ఏ-5 సహకారంతో అతని ట్రేడర్స్ పేరుతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేసి, కొంత మిర్చిని విక్రయించి వచ్చిన డబ్బుతో వ్యక్తిగత విలాసాలకు ఖర్చు చేయడంతో పాటు వాహనాలు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తమపై కేసు నమోదైన విషయం తెలుసుకున్న నిందితులు తమ పేర్లపై ఉన్న స్థిరాస్తులను మరో వ్యక్తి పేరిట బదిలీ చేసి పరారైనట్లు పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా భూపాలపల్లి సీసీఎస్, మొగుళ్ళపల్లి పోలీసుల సంయుక్త బృందం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి, రంగాపూర్ గ్రామంలో ఏ-4 నిందితుడిని కలిసేందుకు వచ్చిన ఏ-1, ఏ-2 నిందితులను అదుపులోకి తీసుకుంది. వారి వద్ద నుంచి ఏ ఎస్ కే ఆగ్రోస్ ఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థలకు సంబంధించిన కీలక పత్రాలు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని, వారిని త్వరలోనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన చిట్యాల సీఐ డి. మల్లేష్, మొగుళ్ళపల్లి ఎస్ఐ సురేష్, మొగుళ్ళపల్లి పోలీసు సిబ్బంది, సీసీఎస్ సీఐ రమేష్, ఎస్ఐ నరేష్‌లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ అభినందించారు.

## సింగరేణి బొగ్గు నాణ్యతపై రాజీలేదు

### ప్రత్యేక అధికారుల నియామకం

### సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి



**గోదావరిఖని , జూలై 18(సింగిడి):** సింగరేణి సంస్థలో బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని సంస్థ సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించేందుకు ఏరియాల వారీగా ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రానున్న మూడు నెలల పాటు బొగ్గు నాణ్యత, గ్రేడ్ పరిరక్షణ, ఉత్పాదకత, డిస్పాచ్ తదితర అంశాలను వీరు పర్యవేక్షించనున్నారు. ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగానే బొగ్గు సరఫరా చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని సీఎండీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కో-ఆర్డినేషన్ ఙ మార్కెటింగ్) టి. శ్రీనివాస్‌తో పాటు వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## అరుణాచలానికి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సు

**గోదావరిఖని, జూలై 18(సింగిడి):** గురు పౌర్ణమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం గోదావరిఖని డిపో నుంచి అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక యాత్ర ఈ నెల 27 నుంచి 30 వరకు కొనసాగనుంది అని తెలిపారు. జూలై 28న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం, వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించనున్నారు. జూలై 29న గురు పౌర్ణమి రోజున అరుణాచలంలో గిరి ప్రదక్షిణతో పాటు శ్రీ అరుణాచలేశ్వర స్వామి దర్శనం కల్పించనున్నారు. తిరుగు ప్రయాణంలో జూలై 30న జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం రాత్రికి గోదావరిఖని చేరుకుంటారు అని సంప్రదించాలని తెలిపారు. ప్రయాణ చార్జీ ఒక్కో పెద్దకు రూ. 5,100గా నిర్ణయించారు. భోజనం, వసతి ఖర్చులు ప్రయాణికులే భరించాల్సి ఉంటుంది. బుకింగ్, ఇతర వివరాల కోసం 7013504982, 7382847596 నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ తెలిపారు.

## దామెర భీమనపల్లికి బస్ సౌకర్యం కల్పించాలి



**మునుగోడు, జూలై 18 (సింగిడి) :** నల్గొండ జిల్లా, మునుగోడు నియోజక వర్గం. మర్రిగూడ మండలం, దామెర భీమనపల్లి గ్రామానికి ఎన్నో ఏళ్లుగా పాఠశాల ల మరియు కళాశాల ల సమయానికి బస్ సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యి విద్యకు దూరమవుతున్నారని విద్యార్థి నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. ఈ సందర్భంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రం లో రీజినల్ మేనేజర్ మరియు బస్ డిపో మేనేజర్ లను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన సమర్పించారు. ఈ కార్యక్రమంలో, మునుగాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత



**గోదావరిఖని, జూలై 18 (సింగిడి):** గోదావరిఖని-2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ చేసిన 50 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ బృందాలు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నాయి. సంతోష్‌నగర్‌లో శనివారం నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో సుమారు రూ. 2.25 లక్షల విలువైన రేషన్ బియ్యం బయటపడింది. ఈ వ్యవహారంలో రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన మోతె కనుకయ్య (25)ను అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసుకున్న బియ్యంతో పాటు తదుపరి చట్టపరమైన చర్యల కోసం గోదావరిఖని--2 టౌన్ పోలీసులకు అప్పగించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- హనుమకొండ డీఎంహెచ్‌వో అప్పయ్య



**హన్మకొండ,జూలై 18, (సింగిడి):** ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. హసన్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మునిపల్లి, ఎర్రగట్టు ప్రాంతంలో నిర్వహిస్తున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల అవుట్ రీచ్ సెషన్ లను శనివారం ఆయన పరిశీలించారు. మునిపల్లి లో డూలిస్ట్ ప్రకారం ముగ్గురికి టీకాలు ఇవ్వవలసి ఉండగా ముగ్గురికి ఇచ్చినట్లు సిబ్బంది తెలియజేశారు. అలాగే ఎన్సిడి , టీబీ, మాతా శిశు సంక్షేమ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్ 95% పూర్తి చేయడం పట్ల ఆయన సిబ్బందిని అభినందించారు. అలాగే రిపోర్టులను ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగాపోర్టల్‌లో ఎదురవుతున్నటువంటి సమస్యలను సిబ్బంది ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఆయన హసన్పర్తి ఉన్నత స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆర్బిఎస్కె బృందాల ద్వారా నిర్వహిస్తున్న స్క్రీనింగ్ లో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నుండి వివిధ పరీక్షల నిమిత్తం కెరీర్ చేసినటువంటి విద్యార్థులతో హెచ్పీవీ వ్యాక్సినేషన్ , రక్తహీనత గురించి ఆయన అవగాహన కల్పించారు. హసన్ పర్తి లో ఇన్ పేషెంట్ సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వైద్యాధికారులు సిబ్బందితో అప్పయ్య చర్చించారు. ఈ సీజన్లో జ్వరాలు,ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ఇన్ పేషెంట్ సేవలు అవసరమైతే అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, వైద్య అధికారులు డాక్టర్ భార్గవ్ ,డాక్టర్ కృతిక ,డాక్టర్ సురేష్ సూపర్వైజర్లు, నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పదముల ప్రవాహం - సముద్రాల సాహిత్య సౌరభం



తెలుగు సినిమా అభివృద్ధిలో రచయితల పాత్ర అపారమైనది. సినీ రంగంలో కవులలో, సాహితీ వేత్తలలో సముద్రాల రాఘవాచార్యులు ప్రముఖులు. పౌరాణిక, భక్తిరస చిత్రాలకు ఆయన అందించిన పద్యాలు, సంభాషణలు తెలుగు భాష లోని కవితా బలాన్ని, వాక్పటుత్వాన్ని విశిష్టంగా ప్రతిబింబించాయి.

సముద్రాల రాఘవాచార్యులు 1902 జనవరి 19న గుంటూరు జిల్లా రెపల్లె తాలూకాలోని పెద్దపులి వర్రు అనే గ్రామంలో జన్మించారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సంస్కృత విద్యాభ్యాసంలో రాణించారు. ఆయనకు పురాణాలు, ఇతిహాసాల పట్ల అపారమైన ఆసక్తి ఉండేది. ఈ అభిరుచి ద్వారానే ఆయన నాటక రంగం, తర్వాత సినీరంగానికి ప్రస్థానం ప్రారంభించారు. సినిమాతో సినీరంగంలోకి అడుగు పెట్టి, అతి తక్కువ కాలంలోనే రచయితగా, సంభాషణ రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా అత్యంత విశేషమైన కీర్తిని సంతరించు కున్నారు. 1940 దశకంలో ఆయన పూర్తి స్థాయిలో రచయితగా పరిపక్వతను పొందారు. అప్పటి సినిమాల్లో ఆయన రచనలు గంభీరంగా నిలిచాయి.

సముద్రాల రచనలు అన్నీ నెరళ్లు, గంభీరత కలిగి ఉండేవి. ఆయన రచించిన పాటలు శాస్త్రీయతను, భావ గంభీరతను కలిగి ఉండేవి. ఉదాహరణకు:"భక్త పోతన" చిత్రంలో: పద్యాలు, పాటలలో సంగీత పటిమ, రాగభావ నిక్షిప్తత ఎంత లోతైనదో గుర్తించ దగినది.

ఇక "భక్త ప్రహ్లాద" చిత్రంలో:

"ఇంద్రాది నీవే మరులదలచే..."

ఇది శివుడిని ఆరాధిస్తూ చెప్పిన భక్తిరస పూరిత గీతం. ఈ పాటలలోని భాషా సౌందర్యం, ఛందోబద్ధత, భావనల తీవ్రత సముద్రాల రచనా కౌశల్యానికి నిదర్శనం.

**1940లలో వచ్చిన "గృహలక్ష్మి" చిత్రానికి ఆయన అందించిన సంభాషణలు, పాటలు సామాజిక భావజాలానికి అద్దంపట్టినట్టుగా ఉండేవి. అలాగే "దేవదాసు" చిత్రంలో 'మానవ మనోవ్యథ'ను భాషలోని సహజతతో, కవితాత్మకతతో బలంగా వ్యక్తీకరించారు.**

పౌరాణిక చిత్రాలకు సముద్రాల రచనల్లో ఉండే సంస్కృత ధోరణి, అలంకారబద్ధత ప్రేక్షకులను అంతర్భావంగా ఆకట్టుకునేవి. ఉదాహరణకు "పాండవ వనవాసం", "బభ్రువాహన", వంటి చిత్రాలలో ఆయనే రచించిన పద్యాలు, సంభాషణలు, దర్శకత్వం ఇప్పటికీ ఆదరణ పొందుతూనే ఉన్నాయి.

సముద్రాల దర్శకత్వం వహించిన చిత్రాలలో వినాయక చవితి, బబ్రువాహన ముఖ్యమైనవిగా నిలిచాయి. ఆయన తన స్వంత నిర్మాణ సంస్థ "సముద్రాల పిక్చర్స్" ద్వారా పలు చక్కటి చిత్రాలను నిర్మించారు. రచయితగా మాత్రమే కాక, దర్శకుడిగా కూడా కథ, పాత్రల రూపకల్పనలో ఆయన చూపిన దిట్టమైన దృక్పథం ప్రత్యేకత కలిగి ఉంది.

ఆయన పాటలు వినిపించే ప్రతిసారీ తెలుగు భాషలోని శబ్ద సౌందర్యం, భావ ప్రవాహం మనసును హత్తుతుంది. ఆయన పాటలు, సంభాషణలు వినడం అంటే ఒక పాఠశాలలో అందమైన భాషను, ఛందస్సును నేర్చుకున్నట్టే. ఆయన పాటలు శ్రోతకు ఆధ్యాత్మికానందాన్ని, భక్తిభావాన్ని, విలువల బోధనను సమకూర్చేవి.

సముద్రాల రచనా శైలి అతి గంభీరమైనది. ఆధ్యాత్మికత, శాస్త్రీయత, కళాత్మకత మేళ వించిన రచనలే ఆయనదివి. తెలుగు భాషను శిల్పంగా మలచ గలిగిన గొప్ప రచయితలలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. 1968లో ఆయన మృతి చెందినా ఆయన రచనలు, గీతాలు ఇప్పటికీ జీవిస్తూనే ఉన్నాయి. ఎన్నో చిత్రాలలో ఆయన రచనలు ఇంకా వినిపిస్తూ తెలుగు సినిమా మేధో సంపదను గుర్తు చేస్తున్నాయి.

తెలుగు భాషాభిమానులకు, సినిమా రచయితలకు సముద్రాల రాఘవాచార్యులు ఒక మార్గదర్శి. సినీ సాహిత్యానికి పౌరాణిక ధారాదీప్తి అందించిన ఆ మహోన్నత రచయిత జీవితం తెలుగు సినీ చరిత్రలో అమర గాథగా నిలిచి పోతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్**
**జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

# మసాలా దినుసుల రారాజు జాపత్రి ..!

## సాగుతో సిరుల వర్షమే..! ఆసక్తికర విశేషాలు



మసాలా దినుసుల ప్రపంచంలో జాపత్రికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. దీని సువాసన, ఘాటు వంటకాలకు అద్భుతమైన రుచిని ఇస్తాయి. ఈ విలువైన సుగంధ ద్రవ్యాన్ని అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశంగా ఇండోనేషియా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.

జాపత్రి సాగుకు అవసరమైన వేడి, తేమతో కూడిన వాతావరణం ఇండోనేషియాలో పుష్కలంగా ఉంది. ఇక్కడి అగ్నిపర్వత నేలలు జాజికాయ చెట్లు పెరగడానికి ఎంతో అనుకూలం. ప్రపంచ వ్యాప్తంగా సర ఫరా అవుతున్న జాపత్రిలో సింహభాగం ఇక్కడి నుండే ఎగుమతి అవుతుంది. చరిత్రలో కూడా ఈ ప్రాంతాన్ని స్పైస్ ఐలాండ్స్ అని పిలిచేవారు.





**జాపత్రి అంటే ఏమిటి?**

చాలామందికి జాపత్రి, జాజికాయ మధ్య ఉన్న సంబంధం తెలియదు. జాజికాయ విత్తనం పైన ఉండే ఎర్రటి రక్షణ కవచమే జాపత్రి. పండు పక్వానికి వచ్చాక ఈ పొరను జాగ్రత్తగా తీసి ఎండబెడతారు. ఎండిన తర్వాత అది నారింజ లేదా పసుపు రంగులోకి మారుతుంది. ఇది జాజికాయ కంటే కొంచెం ఘాటుగా, మరింత సుగంధభరితంగా ఉంటుంది.

**మొత్తం సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి,** వినియోగంలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. భారత్‌లో ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో జాపత్రి సాగు అధికంగా జరుగుతుంది. అయినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్లో ఎగుమతుల పరంగా ఇండోనేషియా తర్వాత వియత్నాం, శ్రీలంక దేశాలు గట్టి పోటీనిస్తున్నాయి.

జాపత్రిని కేవలం బిర్యానీ లేదా గరం మసాలాలోనే కాకుండా, ఆయుర్వేద మందులలో కూడా ఉపయోగిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, చర్మ సౌందర్యానికి ఎంతో మేలు చేస్తుంది.

# గిరిజనుల హెల్త్ సీక్రెట్.. చీమ గుడ్ల కూర..



చీమ గుడ్ల కూర ఏంటా అని సందేహిస్తున్నారా? ఎందుకంటే ఇవి వాటి నుంచే తయారు చేస్తారు కాబట్టి. ఉత్తరాంధ్రలోని పార్వతీపురం శ్రీకాకుళం జిల్లాల్లో ఉండే గిరిజన సాంప్రదాయ వంటకం.

వీరి ఆహార అలవాట్లకు మన తినే ఆహారాలకు చాలా తేడా ఉంది. పూర్తిగా భిన్నం కూడా.

అడవిలో ఉండే ఎర్ర చీమలను ఇష్టంగా తింటారు. ఇంకా వీటితో అయితే రక రకాల వంటకాలు చేస్తారు. పులుసు, ఇగురు, కూర ఇలా ఎన్నో రెసిపీలు చేస్తారు. ఈ నెల నుంచి మొదలయ్యి నాలుగు నెలల పాటు ఆహార వేటలో వీటిని తింటారు.

చెట్లపై ఉండే పుల్లేరు చీమల గూళ్లను తీసుకుని వాటి నుంచి గుడ్లను వేరు చేసి తింటారు. దీనిని తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. దీనిని అడవిలో ఉండే కొండవెదురు నుంచి తీస్తారు.

ఈ గుడ్లను వేరు చేసి క్యాబేజీని కట్ చేసినట్టుగా చేసుకుని దానిలో కొద్దిగా పెసరపప్పు, నువ్వుపొడి వేసి వండుతారు. ఇంకా ఆరి తేగ దుంపలు, మురగడి దుంపలు ఆగస్టు వరకు లభిస్తాయి.

కొందరు వీటిని కాల్చి, ఉడకబెట్టి బాగా తింటారు. ఇంకా కూరలు కూడా వండుకుని తింటారు. ఈ చీమ గుడ్లలో ప్రోటీన్, కాల్షియం శరీరానికి బలాన్ని ఇస్తాయి. అలాగే, ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి.

# సూపర్.. బంపర్.. అంటూ లాగించేస్తారు..

## కానీ, ఇది తెలిస్తే కళ్లు తేలేయాల్సిందే..

ఉప్పు.. కేవలం ఉప్పగా ఉండే ఆహార పదార్థాలలో మాత్రమే ఉంటుందని చెప్పలేము. మనం ప్రతిరోజూ ఆరోగ్యకరంగా కనిపించే కొన్ని ఆహార పదార్థాలను తింటాము.. కానీ వాటిలో అధిక మొత్తంలో ఉప్పు కూడా ఉంటుంది..

ఇది మన ఆరోగ్యానికి హానికరం కావచ్చు. వైద్య పరిభాషలో దీనిని 'దాగి ఉన్న సోడియం' అని అంటారు. ఇది, ముఖ్యంగా ఇప్పటికే అధిక రక్తపోటు లేదా గుండె జబ్బులు ఉన్నవారిలో, రక్తపోటు, గుండె జబ్బుల ప్రమాదాన్ని క్రమంగా పెంచుతుంది.

దాగి ఉన్న సోడియం ఉండే ఆహారాల విషయానికి వస్తే, వాటిలో బ్రెడ్ ఒకటి. బ్రెడ్‌లో ఉప్పు ఉండదని ప్రజలు నమ్ముతారు. అందుకే అధిక రక్తపోటు ఉన్న చాలా మంది బ్రెడ్ తింటారు. కొన్ని కుటుంబాలలో, బ్రెడ్ ప్రధాన అల్పాహారంగా ఉంటుంది. కానీ బ్రెడ్ సోడియంకు ఒక ముఖ్యమైన మూలం అని మీకు తెలుసా?.. అవును.. ఒక్క ముక్కలో 150 నుండి 230 మిల్లీగ్రాముల సోడియం ఉండవచ్చు. దీనిని అధిక పరిమాణంలో తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం అధికమవుతుంది. అంతేకాకుండా.. సాల్టెడ్ బిస్కెట్స్, ఆలూ చిప్స్ వంటి వాటిల్లో కూడా



ఉప్పు అధికంగా ఉంటుంది. వీటితో కూడా ప్రమాదమే అంటున్నారు వైద్య నిపుణులు..

**అల్పాహార తృణధాన్యాలలో కూడా ఉప్పు**

ఢిల్లీలోని +uదీ హాస్పిటల్‌లో మాజీ డైటీషియన్ అయిన డాక్టర్ అనామిక గౌర్.. బ్రేక్‌ఫాస్ట్ సెరియల్స్‌లో కూడా ఉప్పు ఉంటుందని వివరిస్తున్నారు. దానిని ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. అదేవిధంగా, ఆరోగ్యానికి హాని కలిగించే ఇతర ఆహార పదార్థాలు కూడా చాలా ఉన్నాయి. అందువల్ల, ఈ ఆహార పదార్థాల ప్యాకేజింగ్‌పై ఉన్న సోడియం పరిమాణాన్ని తనిఖీ చేసి, దానికి అనుగుణంగా వాటిని తీసుకోవడం ముఖ్యం.

**రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదు..**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉప్పు వినియోగానికి మార్గదర్శకాలను ఏర్పాటు చేసిందని డాక్టర్ అనామిక వివరిస్తున్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం, ఒక వ్యక్తి రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పును తీసుకోకూడదు. అయినప్పటికీ, ప్రజలు తరచుగా తెలియకుండానే దీనికంటే ఎక్కువ తీసుకుంటారు. ఉదాహరణకు, వారు గ్రహించకుండానే బ్రెడ్ లేదా తృణధాన్యాలలో ఉప్పు కలుపుకోవచ్చు. అయితే, ఈ ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వారి ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.

**అధిక ఉప్పు ఎలా హాని చేస్తుంది**

అధిక ఉప్పు శరీరంలో సోడియం స్థాయిలను పెంచి, అధిక రక్తపోటు ప్రమాదాన్ని అధికం చేస్తుంది. ఇప్పటికే అధిక రక్తపోటు ఉన్నవారు ఉప్పు వాడకాన్ని తగ్గించుకోవాలని సలహా ఇస్తారు.

# ఖమ్మం బంజారాభవన్‌లో ప్రపంచం బంజారా దినోత్సవం



**ఖమ్మం, (సింగిడి):** ఖమ్మం బంజారా భవనం లో ఘనంగా ప్రపంచం బంజారా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎల్. జేఏసీ రాష్ట్ర సమన్వయ కర్త భూక్యా శోభన్ నాయక్ ప్రసంగిస్తూ ఈ దినోత్సవం బంజారా సమాజం యొక్క గొప్ప సంస్కృతి , చరిత్ర , సంప్రదాయాలు సమా జానికి వారు చేసిన సేవలను గౌరవించడానికి మరియు బంజారా ప్రజల ప్రత్యేకమైన భాష , రంగు రంగుల సాంప్రదాయ దుస్తులు , జానపద కళలు సాంస్కృతిక వరసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఒక గొప్ప వేదిక అని అన్నారు . అంతే కాక బంజారా సమాజానికి తమ గుర్తింపు భాష మరియు వరసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రేరణని ఇస్తుందని తెలిపారు . ప్రపంచం వ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజల మధ్య ఐక్యత ను బలోపేతం చేస్తుందని మరియు 16కోట్ల గోర్ బంజారా ప్రజలు మాట్లాడే గోర్ భోళి లిపిని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు . ప్రపంచ బంజారా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసారు . అనేక మంది గోర్ బంజారా నాయకులు మాట్లాడుతూ కేవలం 40 , 50 లక్షల మంది మాత్రమే మాట్లాడే డోగ్రీ – బోడో వంటి భాషలు భారత రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్ లో గుర్తింపు పొందడం విశేషం . కానీ 16కోట్ల గోర్ బంజారా ప్రజలు మాట్లాడే గోర్ భోళి భాషను మాత్రం మినహాయించడం అన్యాయం అని అన్నారు . ఈ కార్యక్రమం లో తేజావత్ వెంకట్రాం , భూక్యా మంగ్యా నాయక్ , బి. రాంబాబు నాయక్ , హెచ్ బి నాయక్ , ధరవత్ రాములు నాయక్ , భూక్యా లచ్చునాయక్ , బి కిషన్ నాయక్ , డాక్టర్ ఎన్ మంగీలాల్ జాదవ్ , వీరు నాయక్ , బి హనుమంతు , బి కేశ్య నాయక్ , అంగోత్ లక్ష్మణ్ నాయక్ , జె వీరన్న , డి పర్మా నాయక్ , ఆర్ కమలాకర్ , మూడ్ బాల్సింగ్ , డి సాయి నాయక్, బానోత్ మల్సూర్ నాయక్, బి రవి , బి నరేష్, బి హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 5 రోజుల వరుస లాభాలకు బ్రేక్..

## సెన్సెక్స్ 931 పాయింట్లు డౌన్



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ఐదు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారినట్లు పైకి కనిపించినా.. నివురు గప్పిన నిప్పులా ఎప్పుడు రాజుకుంటా యోనన్న భయాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అంగీ కారం కుదరడంతో యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయినట్లు కనిపించినా.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ఈ దాడులకు ప్రతిగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో మళ్లీ అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం స్టాక్ మార్కెట్‌లపై ప్రతికూల ప్రభావం పడింది. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, ఎఫ్ఐఐల విక్రయాలూ తోడయ్యాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో వెయ్యికి పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 23,800 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,319.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,562.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కనిపించింది. ఇంట్రాడేలో 76,347.90 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 931.25 పాయింట్ల నష్టంతో 76,631.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 222.25 పాయింట్లు నష్టపోయి 23,775.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.62గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ఎల్అండ్‌టీ, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో మళ్లీ ముడిచమురు ధరలు భగ్గుమన్నాయి. కాల్పుల విరమణ ప్రకటనతో 95 డాలర్ల దిగువకు చేరిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర.. మళ్లీ 98.42 డాలర్లకు చేరింది. బంగారం ఔన్స్ 4728 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

స్టాక్ మార్కెట్ Stock Market

## స్మార్ట్‌టీవీల్లో ఇకపై 90 సెకన్ల యూట్యూబ్ యాడ్స్



ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ స్మార్ట్‌టీవీల్లో సుదీర్ఘ అన్‌స్కిప్పబుల్ యాడ్స్‌ను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ఏకంగా 90 సెకన్ల వరకు స్కిప్ చేయలేని యాడ్స్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నట్లు తెలిసింది. ఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు ఈతరహా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, దీనిపై యూట్యూబ్ నుంచి అధికార ప్రకటన రావాల్సిఉంది.

ఇప్పటివరకు స్మార్ట్‌టీవీల్లో 30 సెకన్ల అన్‌స్కిప్పబుల్ యాడ్స్ మాత్రమే వస్తున్నాయి. దాని స్థానంలో 90 సెకన్ల పాటు ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 20 నిమిషాల నుంచి 40 నిమిషాల నిడివి కలిగిన వీడియోలకు ఈ తరహా యాడ్స్‌ను పుష్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరు యూజర్లకు 90 సెకన్ల యాడ్స్ కనిపిస్తున్నాయి. సంబంధిత ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకొని అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఓ వైపు సంప్రదాయ ప్రకటనదారులను ఆకర్షించడం.. మరోవైపు యాడ్స్ వద్దనుకునే యూజర్లను ప్రీమియం వైపు మళ్లించడమే లక్ష్యంగా ఈ మార్పు చేస్తున్నట్లు టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీన్ని కేవలం స్మార్ట్‌టీవీలకే పరిమితం చేస్తారా? లేదంటే మొబైల్‌కూ వర్తింపజేస్తారా? చూడాలి మరి.

## సామాన్యులకు బిగ్ రిలీఫ్..

# తగ్గనున్న మొబైల్ రీఛార్జ్ ధరలు..!

టెలికాం రీఛార్జ్ ధరల పెంపుతో బెంబేలెత్తుతున్న సామాన్య వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది.

టెలికాం కంపెనీల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, కేవలం కాల్స్, ఎస్ఎంఎస్ మాత్రమే కోరుకునే వారి కోసం ప్రత్యేక ప్లాన్‌లను ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం అన్ని టెలికం కంపెనీలు ఇస్తున్న ప్లాన్‌లు ఎక్కువగా డేటా ఆధారితంగా ఉంటున్నాయి. దీనివల్ల ఇంటర్నెట్ వాడని వారు కూడా అదనపు డబ్బులు చెల్లించి విత్ డేటా ప్యాక్ ఉన్న రిచార్జ్ ప్లాన్‌లను తీసుకోవాల్సి వస్తుంది. కానీ ప్రస్తుతం ు=ూ× తీసుకున్న ఈ నిర్ణయంతో, డేటా లేకుండా కేవలం కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇచ్చే తక్కువ ధర ప్లాన్‌లు అందుబాటులోకి రానున్నాయి.

టెలికాం కంపెనీలు కచ్చితంగా వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ సేవలకు మాత్రమే సంబంధించిన స్పెసిఫిక్ టారిఫ్ వోచర్‌లను ప్రవేశపెట్టాలని TRAI స్పష్టం చేసింది. వీటి ధరలు డేటాతో కూడిన ప్లాన్‌ల కంటే చాలా



తక్కువగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే గతంలో ఇచ్చిన ఆదేశాలతో కొన్ని కంపెనీలు ఇలాంటి రీఛార్జ్ ప్లాన్‌లు తెచ్చినప్పటికీ వాటి ధరల్లో పెద్దగా మార్పులు ఏమి చేయలేదు. అంటే డేటా సౌకర్యాన్ని తొలగించినప్పటికీ కూడా సామాన్యులకు పెద్దగా లాభం చేకూరలేదు. దీని వల్ల కేవలం కంపెనీలు మాత్రమే లాభపడ్డాయి.

ఇది గమనించిన TRAI, టెలికాం వినియోగదారుల రక్షణ 13వ సవరణ నిబంధనలు, 2026 పేరిట కొత్త ముసాయిదాను రూపొందించింది. ఈ నిబంధన ప్రకారం, ప్రతి టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కనీసం ఒక కాల్, ఎస్ఎంఎస్ ప్లాన్‌ను అందించడం తప్పనిసరి చేసింది. అలాగే ఈ తక్కువ ధర ప్లాన్‌లు కేవలం లాంగ్ వాలిడిటీతో మాత్రమే కాకుండా, తక్కువ రోజుల వాలిడిటీతో కూడా అందుబాటులో ఉండాలని ట్రాయ్ ఆదేశించింది.

**ట్రాయ్ కొత్త రూల్స్ వల్ల కలిగే ప్రయోజనాలు**

ట్రాయ్ తెచ్చిన ఈ కొత్త నిబంధనలతో సామాన్యులకు బిగ్ రిలీఫ్ దొరకనుంది. ఇది ఇంటర్నెట్ అవసరం లేని వృద్ధులకు, గ్రామీణ ప్రాంత వినియోగదారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. అంతేకాదు వినియోగదారులు తమకు నచ్చిన సేవలను మాత్రమే ఎంచుకునే అవకాశం లభిస్తుంది. అలాగే ఈ సవరణ టెలికాం మార్కెట్‌లో పారదర్శకతను పెంచి, ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది. ఇది వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కంపెనీలు కొత్త రకాల ప్లాన్‌లతో ముందుకు రావాల్సిన పరిస్థితిని తీసుకొస్తుంది.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఉపేక్షించం



**కోదాడ, (సింగిడి):** అనంతగిరి మండలం పాలవరం గ్రామంలోని సర్వే నంబర్ 328లో ప్రభుత్వ భూమిపై ఆక్రమణల ఫిర్యాదుల నేపథ్యంలో ఆర్ ఐ వెంకట్ నగేష్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సర్పంచి సమక్షంలో రైతులు, స్థానికులకు ప్రభుత్వ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమించవద్దని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు తేలితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు.

## అనంతగిరిలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల తాత్కాలిక ఎంపిక జాబితా విడుదల




**కోదాడ, (సింగిడి):**అనంతగిరి మండలంలోని అమీనాబాద్, వెంకట్రాంపురం, వాయలసింగారం ప్రాథమిక పాఠశాలలకు మంజూరైన ప్రీ--ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టుల తాత్కాలిక ఎంపిక జాబితాను మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఈఆర్‌సీ)లో ప్రదర్శించినట్లు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎంపిక జాబితాను అభ్యర్థులు పరిశీలించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన గ్రామం.. చిన్నారికి ఆర్థిక భరోసా




**కోదాడ, (సింగిడి)::**అనారోగ్యంతో మృతి చెందిన సాగర్ కుటుంబానికి అనంతగిరి మండలం పాత గోల్ తండా గ్రామస్తులు అండగా నిలిచారు. స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడమే కాకుండా, సాగర్ కుమార్తె భవిష్యత్తు కోసం రూ.40 వేల మొత్తాన్ని ఆమె పేరుపై కోదాడ పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు. కష్టకాలంలో గ్రామం మొత్తం బాధిత కుటుంబానికి తోడుగా నిలవడాన్ని పలువురు అభినందిస్తూ, గ్రామస్తుల సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.

## రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**ఇల్లూరి క్రాంతి కుమార్**



**కొడంగల్ (సింగిడి):** తెలంగాణ సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని టిజిసిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలయ్యేంత వరకు నగదు రహిత వైద్య సదుపాయం కోసం వెంటనే బిహెల్త్ కార్డులుబి మంజూరు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక భద్రత, ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల సీపీఎస్ ఉద్యోగులు వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, ఉద్యోగ విరమణ చేసిన సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే సీపీఎస్ ను రద్దు చేశారని, అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యువసంగ్రామం సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు




**కొడంగల్, (సింగిడి):**హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బిఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన యువసంగ్రామం సభకు కొడంగల్ నుండి పార్టీ యువకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేయడం లేదని,ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయడం లేదని, ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని,రాబోయే అసెంబ్లీ లో కాంగ్రెస్ ను ఓడించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ యువకులు మడిగె శ్రీనివాస్, నెహ్రూ నాయక్, లగచర్ల సురేష్, నరేందర్ రెడ్డి, శ్రావణ్, పాండు, శ్రీను పాల్గొన్నారు.

# కదం తొక్కిన అమీన్‌పూర్ యువ సంగ్రామం

సదస్సుకు పోటెత్తిన గులాబీ దండు
కేసీఆర్ నాయకత్వం కోసం తెలంగాణ ప్రజల ఎదురుచూపు
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో
రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో
గులాబీ జెండా ఎగరడం ఖాయం
అమీన్ పూర్, బీరంగూడ డివిజన్
కార్పొరేటర్ల స్థానం బీఆర్ఎస్‌దే..
మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**అమీన్‌పూర్,(సింగిడి):** అమీన్‌పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో గులాబీ శ్రేణులు కదం తొక్కాయి. చీమల బార్లు తీరినట్లుగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి అమీన్‌పూర్ ప్రాంతాన్ని గులాబీ మయం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాత్మక యువ సంగ్రామం సదస్సుకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లాయి. శనివారం ఉదయం నుంచే అమీన్‌పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల కోలాహలం నెలకొంది. జిహెచ్ఎంసి పరిధిలోని అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రారంభమైన భారీ వాహనాల ర్యాలీ కాన్వాయ్‌ను మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గులాబీ జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ అంతటా పార్టీ శ్రేణుల నినాదాలతో అమీన్‌పూర్ మార్మోగింది.

**రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం: తుమ్మల**

ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అమీన్‌పూర్, బీరంగూడ కార్పొరేటర్ల స్థానాన్ని గులాబీ ఖాతాలో వేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం చెక్కుచెదరలేదని, కార్యకర్తల ఉత్సాహమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇటు సామాన్యులు, అటు రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి." అని తుమ్మల పాండురంగారెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని తుమ్మల స్పష్టం చేశారు. మళ్లీ తెలంగాణలో అభివృద్ధి పండగ జరగాలన్నా, ప్రజా సంక్షేమం వర్ధిల్లాలన్నా గులాబీ బాస్ కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని.. ఆయనకు తిరిగి పట్టంకట్టేందుకు తెలంగాణ ప్రజానీకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల బీఆర్ఎస్ ముఖ్య నేతలు, వార్డు ప్రతినిధులు, యువజన విభాగం నాయకులు, భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,లుబిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, టిపిఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## 22, 23న వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

**సిద్దిపేట బ్యూరో, (సింగిడి)::** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ , జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు క్రీడా ప్రాధికార సంస్థ సిద్దిపేట వారి అనుమతులతో ఈ నెల 22 , 23 రెండు రోజులు ఉదయం 8.00 గంటలకు వాలీబాల్ అకాడమీ సిద్దిపేట , రాజన్న సిరిసిల్ల అకాడమీలో 2026-2027 సంవత్సరమునకు గాను ప్రవేశముల ఎంపికలు మినీ స్టేడియం సిద్దిపేట లో నిర్వహించబడుతాయనీ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వీరారెడ్డి శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.క్రీడాకారుల శారీరక , క్రీడా నైపుణ్యాన్ని పరీక్షించి ఎంపిక చేయబడుతుందని అన్నారు.ఏదైనా రాష్ట్ర , జాతీయ స్థాయిలో ప్రాధాన్యత కలిగినట్లయితే సంబంధిత సర్టిఫికెట్స్ తీసుకొని రావాలన్నారు.30 జూన్ 2010, 1 జూలై 2012 మధ్య జన్మించి ఉండాలన్నారు.14 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వయస్సులో ఉన్న బాల బాలికలు అర్హులని అన్నారు.బాలురు 180 సెంటీమీటర్ల ఎత్తు పైబడి , బాలికలు 170 సెంటీమీటర్ల ఎత్తు పైబడి ఉండాలన్నారు.ప్రస్తుతం చదువుతున్న పాఠశాల, కళాశాల స్టడీ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలన్నారు.తహశీల్దార్, పంచాయితీ, మున్సిపాలిటీ వారి నుండి జారీ చేయబడిన జనన ధృవీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు.10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, రెసిడెన్స్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలన్నారు.పూర్తి వివరాలకు 9951897731, 9014580816 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

## ఎరువులు, విత్తనాలు ఎంఆర్పి ధరలకే విక్రయించాలి



**ఆమనగల్లు, (సింగిడి):** యూరియా సహా ఇతర ఎరువులను కేవలం ఎంఆర్పి ధరలకే విక్రయించాలని ఏడీఏ కె. శోభా రాణి అన్నారు.శనివారం ఆమనగల్లు రైతు వేదికలో జరిగిన డివిజన్ స్థాయి ఎరువులు, విత్తనాలు పురుగుమందుల డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ కె. శోభా రాణి మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన సన్న వడ్ల రకాలను ఆన్‌లైన్ నమోదు చేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల వ్యవసాయాధికారులు శ్రీనివాస్ గౌడ్, అరుణ కుమారి, రేణుక చక్రవర్తిని, కవిత పాల్గొన్నారు.

### టీజిఎస్ ఆర్‌టిసి యూనియన్ ఎన్నికల్లో

# టిఎన్‌జేయును గెలిపించండి





**పియంజేయు వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గౌరవాధ్యక్షులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్**

**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** త్వరలో జరగబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల సందర్భంగా జహీరాబాద్ డిపోలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ను గెలిపించాలని పిఎం జేయు వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గౌరవాధ్యక్షులు టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోఫాజి అనంత కిషన్ గారు ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ ఆర్టీసీని వంచించి మోసం చేశారని ఆయనకు మీరు తగిన బుద్ధి చెప్పడం జరిగిందని ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ టి సి ఉద్యోగులకు ఒక్కొక్కటిగా అన్ని నెరవేర్చడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా పూర్తిగా ఆర్టీసీని ఆదుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అన్ని సమస్యలపై పరిష్కరిస్తున్నారు అని మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆవిర్భావం 2017 నుండి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని 2019 లో కార్మిక చైతన్యత చేసి ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్ని డిపోలలో పర్యటించి పోరాటం చేసిందని ప్రస్తుతం ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నందుకు మరి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం కావాలంటే జరగబోయే ఆర్టీసీ ఎన్నికల్లో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2017 ఆవిర్భావం నుండి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేసిన యూనియన్ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ అని అదే విధంగా 2019లో 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర చేస్తూ ప్రభుత్వంలో విలీనం చేయాలని మొట్టమొదటి సమ్మె నోటీసులు ఇచ్చిన యూనియన్ ఎజీవీఖ అని విలీనం గురించి అలుపేరని అలుపెరుగని పోరాటం చేసిన యూనియన్ అని ఎజీవీఖ అని అందుకే ఈ యొక్క యూనియన్ కు ఓటు వేయాలని కోరారు.

ప్రభుత్వంలో విలీనం అయితే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న వసతులతో పాటు సమాజంలో గౌరవం విలువ పెరుగుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పల్లె కృష్ణమూర్తి, సంగారెడ్డి రీజినల్ సెక్రెటరీ అంజయ్య గౌడ్, హైదరాబాద్ సిటీ రీజినల్ సెక్రెటరీ బుల్లెట్ పాండు, జహీరాబాద్ డిపో అధ్యక్షులు జిలాని,డిపో కార్యదర్శి నరసింహ, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ శశికుమార్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ అనిల్ కుమార్, ఎంఎస్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ, నరేష్ అసిస్టెంట్ సెక్రటరీలు రాజయ్య గౌడ్, సంయొద్దీన్, పి రాములు ఆర్గనైజ్ సెక్రెటరీ రాజు, పబ్లిసిటీ సెక్రెటరీ ఎండి అశ్వక్, గ్యారేజ్ సెక్రెటరీ శ్రావణ్, ట్రెజరర్ ప్రభాకర్, డెలిగేట్స్ మోయిన్, నవీన్ కుమార్, ఙూ రెడ్డి, సంగారెడ్డి డిపో సెక్రెటరీ విక్రమ్, జాయింట్ సెక్రెటరీ రవీందర్, సలహాదారులు విట్టల్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్, డెలిగేట్ ఆంజనేయులు, శ్రీనివాస్ మైనార్టీ అధ్యక్షుడు, మైనార్టీ అధ్యక్షుడు వాహిద్ పాషా, తదితరులను పాల్గొన్నారు.



## 20న ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** ఈ నెల 20వ తేదీ (సోమవారం) జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,వర్షపాతం, పంటల సాగు,గ్రౌండ్ వాటర్,విద్యుత్, తాగు నీటి సరఫరా,సీజనల్ వ్యాధులనివారణ నియంత్రణ చర్యలు తదితర అంశాలపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, అదే రోజు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. తదుపరి సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

**ప్రిన్సిపాల్ శ్రీనివాసులు**

**కొడంగల్, (సింగిడి):** ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కొస్గి లో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ -04,కంప్యూటర్ ఇంజనీరింగ్ - 03,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రీషియన్ ఇంజనీరింగ్ 03,గణితం 02,భౌతిక శాస్త్రం 02,రసాయన శాస్త్రం 02 పోస్టులు ఖాళీలు ఉన్నాయని ఆయన అన్నారు. సంబంధిత విభాగంలో ఏఐసిటిఈ నిర్దేశించిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈనెల 20నుంచి 22 వరకు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని,23 వ తేదీ న ఉదయం 10 గంటలకు కళాశాలలో డెమో మరియు ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆమనగల్లులో ఓటరు జాబితా ప్రత్యేక సవరణను పర్యవేక్షించిన తల్లోజు ఆచారి





**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి, చంద్రయన్‌పల్లి తండా, ముర్తుజపల్లి, జంగారెడ్డిపల్లి, సాకిబండ, నుచ్చుగుట్ట తండా ప్రాంతాలలో శనివారం భారత ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్ ) కార్యక్రమాన్ని జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనాలని, ఈసీనెట్ యాప్ ద్వారా వివరాలు సరిచూసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్ దోలి మల్లయ్య నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణ నాయక్, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, జగన్ రెడ్డి, పాపయ్య, ముత్యాలు, నరేందర్ రాథోడ్, సందీప్, సుమన్, రమేష్, పాండ తదితర బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కడ్తాల్‌లో రైతుల ప్రత్యేక పూజలు



**ఆమనగల్లు, (సింగిడి):**కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో వర్షాల కోసం రైతులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మావతి కాలనీలో బొడ్రాయికి, గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మలకు జలాలతో అభిషేకాలు చేశారు. కప్పతల్లి ఆటలతో వరుణ దేవుడిని ప్రార్థించారు. వర్షాలు లేక పంటలు సాగు చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో వానలు కురిపించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సరిత, రవికుమార్, రమేష్ యాదవ్, పాండు తదితరులు పాల్గొన్నారు.



## కడ్తాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల మాక్ ఎలక్షన్స్ సందడి

**ఆమనగల్లు, జూలై 18(నినాదం):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం మాక్ ఎలక్షన్స్ ఘనంగా నిర్వహించారు. 9, 10 తరగతుల విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ పడగా, మిగిలిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. పాఠశాల అభివృద్ధిపై ప్రచారం నిర్వహించిన అభ్యర్థులలో అరవింద్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. లలిత్ కుమార్, హర్షవర్ధన్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహద పడింది. ప్రధానోపాధ్యాయులు సి. జంగయ్య మరియు ఉపాధ్యాయ బృందం ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.

## నా ఎదుగుదల జీర్ణించుకోలేక ఆరోపణలు..
-సముద్రాల ఉపసర్పంచ్ సింగరయ్య



**కోహెడ, (సింగిడి):** కోహెడ మండలం సముద్రాల గ్రామ ఉపసర్పంచ్ సింగరయ్యపై వేల్పుల బాలవ్వ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గతంలో బాలవ్వ గ్రామైక్య సంఘంలో వివో కార్యదర్శిగా పనిచేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో అధికారులకు తెలియజేయకుండా వార్డు సభ్యురాలిగా నామినేషన్ వేసిందని, ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు రాజీనామా చేయించాలని సూచించగా ఆమె రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఆమె ఓడిపోయినప్పటికీ మళ్లీ కార్యదర్శిగా కొనసాగాలని ప్రయత్నించడం సరికాదన్నారు. గ్రామసభలో కార్యదర్శి నియామకంపై ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తలేదని, అనంతరం ఐకెపి అధికారిని అడగగా కొత్త వ్యక్తిని నియమించినట్లు తెలిసిందన్నారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యత మేరకు స్పందించానని, కానీ దీనిని రాజకీయంగా మలుస్తున్నారని ఆరోపించారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సమస్యను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాను ఎవరినీ బెదిరించలేదని సింగరయ్య స్పష్టం చేశారు.

## అడవిలో నీటి కొరత నివారణకు సాసర్ పిట్‌లు
అటవీశాఖ ప్రత్యేక చర్యలు



**అశ్వాపురం, (సింగిడి):** మణుగూరు డివిజన్ అశ్వాపురం రేంజ్ పరిధిలో ఎరవెండి సెక్షన్‌కు చెందిన తుమ్మలచెరువు బీట్‌లో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో సాసర్ పిట్‌లలో నీటిని నింపే కార్యక్రమాన్ని చేపట్టారు. వేసవి కాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అడవుల్లో సహజ జలవనరులు ఎండిపోతుండ టంతో జంతువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అటవీశాఖ ముందస్తు చర్యగా సాసర్ పిట్‌లను ఏర్పాటు చేసి, వాటిలో నిరంతరంగా నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి రమేష్ ఆధ్వర్యంలో మొండికుంట గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో నీటి సరఫరా ఏర్పాటు చేశారు. పిట్‌లలో నీరు అందుబాటులో ఉండేలా తరచుగా పర్యవేక్షణ నిర్వహించాలని, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు. వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా అడవుల్లో జీవవైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

## 365 ఫుడ్‌కోర్ట్ నూతన ప్రాజెక్ట్‌కి భూమిపూజ
శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ..



**పాలేరు, (సింగిడి):** ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు నందు నూతనంగా ఎస్‌వీఎస్ గ్రూప్ నిర్మిస్తున్న 365 ఫుడ్ కోర్టు నూతన ప్రాజెక్ట్‌కి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమకు విచ్చేసిన ఖమ్మం రూరల్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ టేకులపల్లి మాజీ సొసైటీ అధ్యక్షుడు బీరెడ్డి నాగ చంద్రారెడ్డి కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి నాగండ్ల కోటేశ్వరరావు బిక్కసాని జస్వంత్ మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి పోట్ల శ్రీకాంత్ యూత్ అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేసు నమోదు
కీసర మండల డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్



**కీసర, ఏప్రిల్ 8, (నినాదం) :** కీసర సర్కిల్, కీసర మండల డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓటు బ్యాంక్ రాజకీయాలలో భాగంగా ముస్లిమ్‌లను రెచ్చ గొడుతు భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులను కార్యకర్తలను చంపాలని, లేకుంటే మిమ్మల్ని కాపాడే వాడు ఎవ్వడులేడని, నాగుపాము నమాజ్ చేసే సమయంలో దగ్గరికి వస్తే చంపాలని అదీ ఖురాన్ లో రాసి ఉన్నదని, రెచ్చ గొట్టే మాటలు మాట్లాడినందుకు కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, జిల్లా సెక్రెటరీ బోడ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, కొలుకూరి నాగేష్, మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజ్ ముదిరాజ్, గోసుల శ్రీనివాస్, నక్క కిషోర్, కోల మల్లేష్ యాదవ్, బర్లపాటి ఆంజనేయులు, కోల శ్రీనివాస్ యాదవ్, బత్తుల ఆంజనేయులు, దుర్గం వేణు యాదవ్, బత్తుల కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులో 5%రిబేట్‌ను సద్వినియోగం చేసుకోవాలి
మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, (సింగిడి):** ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభు త్వం 5% రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ వార్డులలో ఇంటి పన్ను వసూళ్లలో పాల్గొని ప్రజలకు ఇంటి పన్ను వసూళ్లలో 5% రిబేట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అందులో భాగంగా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ముక్క జితేందర్ గుప్తా ఐదుశాతం రిబేట్‌తో రూ. 69వేలను మున్సిపల్ అధికారులకు చెల్లించి పట్టణ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన మాట్లా డుతూ, పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజల సకాలంలో పన్నులు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం ముందస్తుగా పన్నులు చెల్లిస్తే 5శాతం రిబేట్ ప్రకటించడం అభినందనీయమని అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి పట్టణ ప్రణాళిక అధికారి శ్రీధర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానేరు రివర్‌ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలి
### పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి నగరానికి కొత్త అందం తీసుకురావాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్, పర్యాటక, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. పూర్తైన పనులు, పెండింగ్ పనుల స్థితి, అవసరమైన నిధులు, భూ సేకరణ పురోగతి వంటి అంశాలపై చర్చించారు. భూ సేకరణను త్వరగా పూర్తి చేసి, అందుబాటులో ఉన్న బడ్జెట్ ప్రకారం మిగిలిన పనులను చేపట్టాలని తెలిపారు. అందంగా తీర్చిదిద్దే పనులు, రైలింగ్, తోటల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే బైపాస్ రోడ్ నుండి రివర్ ఫ్రంట్ వరకు రహదారి కనెక్టివిటీ పనులను ప్రాధాన్యంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఇరిగేషన్, పర్యాటక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రాజెక్టును పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
### ఐపీఎస్ విద్యాసంస్థల అధినేతలు. మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్
### ఐపీఎస్ లో ఫేర్వెల్ డే వేడుకలు







**సుల్తానాబాద్, (సింగిడి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగా లని ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ, సం జీవ్ కుమార్ పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలను అత్యంత ఘ నంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించినఈకార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆక ట్టుకున్నాయి. ప్రత్యేకంగా నృత్య ప్రదర్శ నలు, పాటలు, వినోదాత్మక కార్యక్ర మాలు హాజరైన వారిని అలరిం చాయి. విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని అనుభవాలను పంచుకుం టూ భావోద్వేగానికి లోనయ్యారు. ఐపీఎస్ అధినేతలు మాట్లా డుతూ, విద్యార్థు లు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించా రు. పాఠశాల అందించిన విలువలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ వార్డులో ముమ్మరంగా ప్రజా పాలన అభివృద్ధి పనులు
### మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత... ప్రజాపాలనతో సమస్యల పరిష్కారం




**సుల్తానాబాద్, (సింగిడి):** పదవ వార్డులో పురవీధుల్లో ముమ్మరంగా అభివృ ద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో సమస్యలు పరిష్కారం చేసుకోవడంతోపాటు, అభి వృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవా రం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జూ నియర్ కళాశాలతో పాటు పలు వాడలో ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక నిర్వహించారు, ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాల య చైర్మన్ అంతటి అ న్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ప లువురు కౌన్సిలర్లు, వాకర్స్, మునిసిపల్

### అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం



**మంథని (సింగిడి):** గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ ఆర్జీ 1జిఎం లలిత్ కుమార్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్, సీనియర్ నాయకులు కుడుదుల రవి, నరేష్‌రావులు ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలవతో సన్మానించి సత్కరించారు. జిఎం నూతనంగా ఎన్నికైన సర్పంచు లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పలు విషయాలపైన చర్చించారు. దుబ్బపల్లి, చిల్లపల్లి గ్రామాలలో నిరుపేదలకు ఉపాధి హామీ పథకం లేనందున పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా పేద ప్రజలకు ఉపాధి నిమిత్తం సింగరేణి ప్లాంటేషన్ లో ఉపాధి పని చూపించగలరని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలించేందుకు సహకరించాలని తెలిపారు. గ్రామపంచాయతీ లో పలుఅభివృద్ధి పనులకునిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగంలేని నిరుద్యోగులకు విటిసి ఇవ్వ డం కొరకు కృషి చేయాలని వారు తెలిపారు. గ్రామస్తులకు మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకున్నందుకు సహకరించాలని తెలి పారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత అయిన మహిళలకు నూతనంగా జీవనోపాధి పొందేందుకు సహకరించాలని వారు జీఎం తో కలిసి చర్చించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను వంచిస్తోంది...
### దళిత బంధు సాధన నేతల ఆగ్రహం



**మంథని, (సింగిడి):** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దని, దళితులను బీసీలను మైనారిటీ వర్గాలను వంచిస్తోందని దళిత బంధు సాధన సమితి నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంథని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు ఊట్ల శ్రీను మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన 'అంబేద్కర్ అభయహస్తం' పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలం గడచినా ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని ఆరోపించారు. మంథని నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అర్హులైన 132 కుటుంబాలకు దళిత బంధు నిధులు మంజూరైనా, వాటిని విడుదల చేయకుం డా నిలిపివేశా రని నేతలు ఆరోపించారు. కలెక్టర్ ఖాతాలో పడిన నిధులను కూడా విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నా రని తక్షణమే ఆ నిధులను విడుదల చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో దళితులకు అండగా ఉంటామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం సరికాదని నేతలు హెచ్చరించారు. తక్షణమే దళిత బంధు, అభయహస్తం పథకాల నిధులను విడుదల చేసి, అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరచి ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మంతెన లక్ష్మణ్, మంథని డివిజన్ దళిత సంఘం సీనియర్ నాయకులు, అవునూరి రాజలింగం కమాన్‌పూర్ మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు, మంత్రి రాజబాబు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి తోటపల్లి రాజబాబు, దళిత బంధు మంథని డివిజన్ నాయకులు జూల రమేష్, మేకల వెంకటస్వామి, గువ్వల రాజు, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో
# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలు





**పెద్దపల్లి (సింగిడి)::** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా.కె. ప్రమోద్‌కుమార్, అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినయని పేర్కొన్నారు. వీటిలో ప్రతి నెల 5 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ,అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. ఈనెల కూడా తనిఖీ నిర్వహించామన్నారు. గర్భస్థ శిశువు లింగనిర్ధారణ వ్యతిరేక చట్టం-1994 పి.సి.పి.ఎన్.డి.టి.ప్రకారం పుట్టబోయే బిడ్డ అడ,మగ అని చెప్పడంనేరం. లింగనిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగినవారికి మూడు 3 సం,రాల జైలు శిక్ష, రూ. 10,000ల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు అన్నారు. ఈ సమావేశంలో డా.వి వాణిశ్రీ ప్రోగ్రాం అధికారి,ఎం.ఎచ్.ఎన్ డా.బి శ్రీరాములు డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ,డా.బి కిరణ్ ప్రోగ్రాం అధికారి,డా. యం.అనూష రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు,శ్రీ కె.రాజగోపాల్,రెడ్ క్రాస్ సోసైటి,అధ్యక్షులు,స్వప్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు,ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై సమావేశం




**కోదాడ,(సింగిడి):** కోదాడ ఆర్టీసీ డిపోలో ఎస్సీ, ఎస్టీ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిపో కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా రీజియన్ నాయకులు కొర్ర లింగా నాయక్, డి.వి. రత్నం, కడియం రమేష్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు కె.వి. రత్నం, అంజలి, రామ్మూర్తి, రాంబాబు, జ్యోతి, సుధ, సంజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత..
### అండగా నిలిచిన ఆటో యూనియన్



**జమ్మికుంట (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికిచెందిన నేరెళ్ళ రంజీత్ ఆకస్మికంగా మరణించడంతో వారి కుటుంబానికి అండగా ఉన్నామంటు కొత్తపల్లి ఆటోయూనియన్ ప్రెసిడెంట్ పసరగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మడిపల్లి కొత్తపల్లి శ్రీరాములపల్లి కనగర్తి గుండేడు ఆటో డ్రైవర్లు నేరెళ్ళ రంజీత్ కుమారుడుఅభిభార్య అనితని కలిసి 20.000 ఇరువదివేలరుపాయలు పోస్టుఆపీసులోఫిక్స్.డు డిపాజిట్. చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ల్యాదల్ల మల్లేష్ దరుగుల కుమార్.సురేష్ శ్రీహరి శ్రీదర్ శ్రావన్ రాము బద్రి అనిల్ శ్రీనాద్ రాజు అభీబ్ ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### అమరచింతలో సిపిఐ 3వరోజు
## గడపగడపకు ప్రచారం



**అమరచింత, (సింగిడి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు గడపగడపకు సిపిఐ అనే కార్యక్రమాన్ని అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో పార్టీ నాయకులు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. బుధ వారం మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులో గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సిపిఐ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు. అలాగే పార్టీ బలోపేతానికి సమస్యల పరిష్కారానికి విరాళాల సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వి భాస్కర్, పట్టణ కార్యదర్శి రవీందర్, శ్యాంసుందర్ లక్ష్మినారాయణ, సోలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలు పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

**మహాదేవపూర్, (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాచకట్ల మురళి మనవరాలు పెళ్లివేడుకలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్ అస్రార్, కాంగ్రెస్ నాయకుడు సమ్మయ్యలు పాల్గొన్నారు.

## దళితులకుఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**మిర్యాలగూడ (సింగిడి):** ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమములో భాగంగా బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కలిసి ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య మాదిగ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ చీమలపాటి వెంకటయ్య జిల్లా నాయకులు పరంగీ రంజిత్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు అందుగుల లక్ష్మణ్ కొండేటి మధు ఏర్పుల వేంకన్న ఎడ్ల నాగరాజు పాలడుగు క్రాంతి, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## అనంతగిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా సైదులు



**కోదాడ, (సింగిడి)::** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో అనంతగిరి మండల కమిటీని బుధవారం ప్రకటించారు. ధారావత్ సైదులను అధ్యక్షుడిగా, రాజ్యంను ఉపాధ్యక్షురాలిగా, బచ్చల సుధాకర్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం, అమరుల కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏలేశ్వరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం




**మంచిర్యాల, (సింగిడి):** మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ మధుకర్ పేర్కొన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 34వ డివిజన్ లో పర్యటించారు. డివిజన్ లో సమస్యలను తెలుసు కొని పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. 34వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ అగ్గు సాగర్, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఆఫీసర్ ,అధికారులు,సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు

ప్రభాతవవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 19-7-2026

# సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత

### బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘన నివాళి



**కరీంనగర్, (సింగిడి):** భారత రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసించారు. దేశ సేవనే పరమ ధర్మంగా భావించి జీవించిన ఆయన, దళితుల అభ్యున్నతికి జీవితాంతం కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. జయంతి సందర్భంగా కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ కొలాగని శ్రీనివాస్, ఉపమేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్ననాటి నుండి కుల వివక్షను ఎదుర్కొని, బలహీన వర్గాల కోసం పోరాడిన నాయకుడిగా జగ్జీవన్ రామ్ నిలిచారని చెప్పారు. కష్టాలను జయించడం, సామాజిక బాధ్యతను స్వీకరించడం, దేశ సేవకు అంకితం కావడం అనే మూడు సూత్రాలను ఆయన జీవితాంతం ఆచరించారని వివరించారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1986 వరకు నిరంతరం పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగిన జగ్జీవన్ రామ్, కేంద్రంలో సుదీర్ఘకాలం మంత్రిగా సేవలందించినట్లు గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీతో పాటు నడిచిన ఆయన, భారత రాజకీయాల్లో అజాతశత్రువుగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలో మేయర్ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదకరం



### అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి -ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, (సింగిడి):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలు ఆదివారంతో 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్షా శిబిరానికి చేరుకుని నిరసనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల లక్షలాది మంది ప్రజల జీవి తం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపై కూర్చుంటే ప్రభుత్వానికి ఇక్కడి ప్రజల సమస్యలు స్పష్టంగా తెలుస్తాయని అన్నారు. డంపింగ్ యార్డ్ ను ఈ ప్రాంతం నుంచి ఎత్తి వేయాలనే డిమాండ్‌తో ఈనెల 7,8 తేదీల్లో తానే దీక్షలో కూర్చుంటానని ప్రకటించారు. ఇందుకోసం మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి పార్టీలకు అతీతంగా అందరినీ ఆహ్వానిస్తానని తెలిపారు. డంపింగ్ యార్డ్ కరోనా కంటే భయం కలిగించిందని పేర్కొన్న ఆయన, ఈ నెల 9న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులను కోరారు. ఆ సమావేశానికి బీజేపీ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీ నాయకులతో కరీం నగర్ పార్లమెంట్ సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు మల్కాజిగిరి ఎంపీ కూడా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషిత మవుతాయని, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల చెత్తను ఇక్కడికి తరలించడం సరైంది కాదన్నారు. డంపింగ్‌యార్డ్‌ను పూర్తిస్థాయిలో ఎత్తివేసే వరకు ప్రజలతరఫున పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

**డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఆర్యవైశ్యుల సంపూర్ణ మద్దతు**

హుజూరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా హుజూరాబాద్ పట్టణ మండలంలోని వైశ్యులు సంఘటితమై ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార పరంగా అభివృద్ధి చెందిన హుజు రాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఎంతోమందికి అపార నష్టం జరుగుతుందని ప్రభుత్వం డంపింగ్ యార్డ్ పై పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జేఏసీతో కలిసి పోరాటం చేస్తామని ఇది అందరి సమస్య అని పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు గందె శ్రీనివాస్ అధ్యక్షులు సుద్దాల హరిశంకర్ సెక్రెటరీ నూక శ్రీనివాస్ కోశాధికారి పుల్లూరి నార్ల శ్రీనివాస్ బల్లు పునం చందర్ శశిధర్ నీకంటి మాట సతీష్



# దళితుల అభ్యున్నతికి మార్గదర్శి జగ్జీవన్‌రామ్

### ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం



**కరీంనగర్, (సింగిడి):** మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా కరీం నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి మేడిపల్లి సత్యం, కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తదితరులు కలిసి పూలమాలలు సమర్పించారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దళిత సమాజంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి దాదాపు మూడు దశాబ్దాల పాటు రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా సేవలందించారని గుర్తుచేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహానేత అని కొనియాడారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకున్న చర్యలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, నరేందర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కోమిరెడ్డి రాములు వర్ధంతి ఘన నివాళులు...



**మెట్‌పల్లి, (సింగిడి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మెట్‌పల్లి మాజీ శాసనసభ్యులు కోమిరెడ్డి రాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బొమ్మెల శంకర్ ఆయన చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళు లర్పించారు. అనంతరం బొమ్మెల శంకర్ మాట్లాడుతూ, కోమిరెడ్డి రాములు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి విశేష సేవలు అందించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తిగా ఆయన నిలిచిపోయారని తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయవాదిగా కూడా ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు పోరాడిన న్యాయసేవకుడని గుర్తుచేశారు. రైతుల సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి కట్టుబడి, ప్రజలతో ఎల్లప్పుడూ కలిసిమెలిసి ఉండే ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తనయుడు కోమిరెడ్డి విజయ్ ఆజాద్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ బొడ్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం యూత్ వైస్ చైర్మన్ బొమ్మెల శివ, దాసరి బాబు, పెంట ప్రణయ్, సుంకేట్ విజయ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



**మెట్‌పల్లి, (సింగిడి)** మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి డీ. నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం బార్ అసోసియేషన్, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సం యుక్త ఆధ్వర్యంలో ఆయన 119వ జయంతి కార్యక్రమం, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ...పార్లమెంట్ సభ్యునిగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదపడే అనేక చట్టాలను తీసుకువచ్చారని కొనియాడారు. కార్మికుల హక్కులకోసం చట్టసభల్లో పోరాడిన ఆయన ఈనాటి యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి మగ్గిడి నరసయ్య, సాంస్కృతిక కార్యదర్శి కాజీపేట స్రవంతి, కోశాధికారి శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య, కంతి మోహన్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, రాంపల్లి జగన్, జెడి సుధాకర్, తలారి రాజశేఖర్, కోలా అశోక్, బాస రాములు, బత్తుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లకి, భజన సామాగ్రి అందజేత



**బుగ్గారం (సింగిడి):** బుగ్గారం మండలం యశ్వంతరావుపేట్ గ్రామానికి చెందిన తాండ్ర శ్రీనివాసరావు దంపతులు ,రవీందర్ రావు దంపతులు ఆదివారం నాడు ప్రతి సంవత్సరం శ్రీరామ సందర్భంగా నిర్వహించే శ్రీ సీతా రాముల కల్యాణం అనంతరం ఊరేగింపు సమయంలో ఉపయోగించే పల్లకి, తదనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ దేవాలయంలో నిర్వహించే భజన కొరకు భజన సామాగ్రిని హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులకు అందజేశారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### చింతకుంటలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలు
### డా ఆకుల శైలజ జిల్లా ఐఎంఏ అధ్యక్షులు




**కరీంనగర్, (సింగిడి)** ఐఎంఏ కరీంనగర్ నిర్వహ ణలో "ఆవో గావ్ చలే" కార్యక్రమం భాగంగా చింతకుంట గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడింది. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు ఉత్సాహంగా హాజరై, 200 మందికి పైగా రోగులు లాభపడ్డారు. శిబిరంలో వివిధ వైద్య నిపుణులు సేవలందించారు. డా. ఏ. శైలజ మహిళల్లో రక్తహీనత పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. డా. ఎన్. మహేష్ బాబు వినికిడి పరీక్షలు చేసి చికిత్స అందిం చారు. డా. శ్రీధర్ చాట్లా రక్తపోటు, మధుమేహ రోగులను పరిశీలించారు. డా. మల్లికార్జున్ పోషకాహార లోపంతో ఉన్న పిల్లలకు చికిత్స చేసి సప్లిమెంట్లు అందించారు. డా. జ్యోతి రెడ్డి కంటి పరీక్షలు నిర్వహించి చూపు లోపాలను గుర్తిం చారు. డా. వి. నీలిమ వంధ్యత్వంపై అవగాహన కల్పించారు. యశోద కృష్ణ, సివివిఎంవి, వాసర ఆసుపత్రుల సిబ్బంది, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు శిబిరంలో సేవలందిం చారు. రోగులకు ఉచితంగా పరీక్షలు, చికిత్స, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్‌తో పాటు గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్యులను కార్పొరేటర్ సన్మానించారు.

# ఏసుక్రీస్తు పునరుద్దానుడు

### ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, (సింగిడి)** సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి ,సత్యమును సమాధానము కలిగి ఉండాలని, సిలువలో మరణించి తిరిగి మూడవ రోజు పునరుద్దానుడిగా నిలిచాడని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు, ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గేతెమనే ప్రార్థన మందిరంలో క్రైస్తవ సహోదరి, సహోదరులతో ఈస్టర్ పండగ సెలబ్రేషన్ను పాల్గొన్నారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సమస్త మానవాళి కోసం ఈ లోకానికి వచ్చి గుడ్ ఫ్రైడే పర్వదినాన సిలువలో మృతి నోశిది తిరిగి ఆదివారం ఉదయం పునర్దానుడిగా ఏసుక్రీస్తు జీవము గల దేవునిగా లేచాడని, క్రైస్తవ సహోదరి సహోదరులు ఈస్టర్ పండగ ను ఘనంగా నిర్వహించుకున్నారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్, సింగిల్ విండో చైర్మన్ పొన్నగంటి సంపత్, కౌన్సిలర్ కొలుగూరి సురేష్, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పిడుగు భాగ్యతోపాటు క్రైస్తవసహోదరి సహోదరులు సంఘపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**దేశానికి విశేష సేవలు అందించిన మహానేత**
**వారి ఆలోచనలు దేశ అభివృద్ధికి పునాదులు అయ్యాయి.**
**నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, (సింగిడి):** దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్‌జీవన్‌రామ్ అని, దేశ రక్షణ, కార్మిక, వ్యవసాయ రంగంలో, తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జగ్‌జీవన్‌రామ్ జయంతి సందర్భంగా హుజురా బాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం ప్రణవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన స్వయం పాలనలో దేశ ప్రగతిలో పాలు పంచుకున్నారనీ, వారిఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభు త్వం వారిబాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సి లర్లు, నిర్వాహకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, (సింగిడి)** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి ఇల్లంద కుంట క్రాస్‌రోడ్డులో డా" బాబు జగజ్జీవన్ రావు 119వ జన్మదిన వేడుకలు 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మయ్య ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బాబుజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివా ళులు అర్పిం చారు. న్యాయవాది దూడపాక శ్రీనివాస్ మాట్లా డుతూ స్వాతంత్ర సమరయో ధుడు, సంఘ సంస్కర్త, భారత ఉప ప్రధాని, విజనరీ నాయ కుని ఆలోచన విధానాన్ని కొని యాడారు. 1971 లో ఇండియ పాకిస్థాను యుద్ధం జరిగిన సందర్భంలో జగ్జీవన్ రావు కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా పాకిస్థాను ఓడించి బంగ్లాదేశ్ కు స్వాతంత్రం దేశం గా విముక్తి కలిగించిన సహకారం అందించిన నాయ కుడు అని కొనియాడారు. నేడు మనం గౌర వంగా నివసిస్తున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లును 2014 లో లోక్ సభలో ఆయన కూతురు మీరా కుమార్ అని గుర్తుచేశారు. యావత్ తెలంగాణ ప్రజలు వారికి రుణపడి ఉండాలని తెలియజేశారు. జమ్మికుంట పట్టణ నడి ఒడ్డున గాంధీ(బాపూజీ), జమ్మికుంట కొత్తపల్లిలో జగజ్జీవన్ విగ్రహం ఏర్పాటు చేసి భారత రక్షణ శాఖ మంత్రి గా, ఉప ప్రధానిగా వారు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలిసేలా ఉండేందుకు కృషిచేయాలని ప్రభు త్వాన్ని, ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్య క్రమంలో సాదిక్,వేముల రమేష్, హుస్సేన్, మొగిలి, అబ్దుల్లా ఉన్నారు.

# హుస్నాబాద్‌లో జీవో 317 బాధితుల 'మౌన శాంతి నిరసన' ర్యాలీ

### అంబేద్కర్ విగ్రహానికి వినతి



**హుస్నాబాద్, (సింగిడి)** హుస్నా బాద్‌లో జీవో 317 బాధితులైన ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఆదివారం భారీ ఎత్తున మౌన శాంతి నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్ర హం వరకు సాగిన ఈ ప్రదర్శనలో బాధి తులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అనంతరం తమ సమస్యలతో కూడిన ఆరు పేజీల వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించి, తమకు న్యాయం జరిగేలా పాలకులు కళ్లు తెరిపించాలని మొరపెట్టుకున్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 317 కారణంగా స్థానికతను విస్మరించి, కేవలం సీనియార్టీ ప్రాతిపదికన 30 శాఖల ఉద్యో గులను అశాస్త్రీయంగా బదిలీ చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని కల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే జీవో 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతదామోదర రాజనర్సింహ చైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్ బాబు మరియు పొన్నం ప్రభాకర్‌సభ్యులుగా ఏర్పాటు చేసిన కేబి నెట్ సబ్‌కమిటీ నివేదిక సమర్పిం చినా, అమలులో మాత్రం జాప్యం జరుగుతోం దని మండిపడ్డారు. జీవో 190 ప్రకారం స్థానిక జిల్లాలకు తాత్కాలిక డిప్యూటేషన్ల కోసం వేలాది మం ది దరఖాస్తు చేసుకుని ఆరు నెలలు గడు స్తున్నా, ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్త ర్వులు రాకపోవడంపై ఉద్యోగులు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అ సెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ మా ట్లాడుతూ జీవో 317సమస్య పరిష్కార మైందని చెప్పడంవాస్తవ విరుద్ధమని, క్షేత్ర స్థాయిలో తాము ఇంకా ఇబ్బందులు పడు తున్నామని బాధితులు పేర్కొన్నారు. తమ ను గెలిపించిన సొంత నియోజకవర్గ ప్రజ ల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్రవ్యా ప్తంగా బాధితులు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా మూడు డిమాండ్లను వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ ఆఫీసు వద్ద ప్రభుత్వ ఉద్యోగులు రావద్దని ఏర్పా టు చేసిన ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని, జీవో 190 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే తాత్కాలిక డిప్యూ టేషన్ ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే స్పౌజ్ (భార్యాభర్తల) కేటగిరీ కింద పెం డింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమం లో సుమారు 30 శాఖలకు చెందిన బాధి తులు బూట్ల రాజమల్లయ్య, వసంత, సాజి ద్ హుస్సేన్,తాజ్‌పాషా,సారయ్య, రాజవ్వ, రాజేందర్, రమేష్, బాలకిషన్, రాజిరెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డంపింగ్‌యార్డ్ వ్యతిరేక దీక్షకు ఆర్యవైశ్య సంఘం మద్దతు

### పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్



**హుజురాబాద్, (సింగిడి)** ఆదివారం హుజురాబాద్ పట్టణంలో డంపింగ్‌యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగానిరసనలు14వ రోజు కు చేరుకున్నాయి. ఆదివారం దీక్షా శిబిరానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు విస్తృతంగా మద్దతు తెలిపారు. పట్టణ ఆర్య వైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ గందె శ్రీనివాస్, అలాగే సంఘ అధ్య క్షులు సుద్దాల హరిశంకర్ అధ్య క్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గందె శ్రీనివాస్, సుద్దాల హరిశంకర్ మాట్లా డుతూ, ఓఆర్ఆర్ పక్కన ప్రకృతి సౌందర్యంతో నిం డిన ఈప్రాంతాన్ని డంపింగ్ యార్డుగా మార్చడం దురదృష్టకం మని అభి ప్రాయపడ్డారు. కరీంనగర్-- వరంగల్ మధ్యలో వ్యూహాత్మ కంగా ఉన్న ఈ ప్రదేశాన్ని సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే,ఇది ప్రముఖపర్యాటక కేం ద్రంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటుతో కాలుష్యం, దుర్వా సన, వ్యాధులు పెరిగి ప్రజల ఆరో గ్యానికి ముప్పు ఏర్పడుతుందని వారు హెచ్చ రిం చారు. అదే సమయంలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పచ్చని వాతావర ణం, ఉపాధి అవకాశాలు, ప్రాంతానికి మంచి గుర్తింపు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డు ప్రతిపాదనను రద్దు చేసి, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అనుకూల ప్రకటన వచ్చే వరకు అఖిలపక్ష పోరాటానికి తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ దీక్షా శిబిరంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, బండ శ్రీనివాస్, పోల్సాని రామారావు, జైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి వెంకట్రావ్, హన్మత్ రావు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య సంఘానికి చెందిన గర్రెపెల్లి శ్రీనివాస్, నూక శ్రీనివాస్, నార్ల రాజేందర్, పుల్లూరు శ్రీకాంత్, బల్లుపు న్నం శివనాథుని వేణు,శశిధర్, ఎర్రం రాజన్న,శివనాథుని శ్రీనివాస్, ఆకుల రమేష్, నార్ల శ్రీనివాస్, రఘువీర్,చందా చంద్రగుప్త, గంగిశెట్టి ప్రభా కర్, నార్ల నారాయణ, రేణికుంట్ల సురేష్, అకినపల్లి రమేష్, రామ్ కిషన్, మహేందర్ తదితరులు హాజర య్యారు. పాల్గొన్న వారం దరూ ఏకకంఠంగా డంపింగ్ యార్డు ప్రణాళి కను రద్దు చేసి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా మలచాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం.. తోట ప్రసాద్, ఆగ సురేష్

### మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మెట్‌పల్లి, (సింగిడి)** మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తోట ప్రసాద్, కార్యదర్శిగా ఆగ సురేష్, ఉపాధ్యక్షుడిగా నాగుల జైపాల్, ఖజాంచీగా ఉసికేల లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తోట శివ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని నూతన నాయకత్వం స్పష్టం చేసింది. కార్యక్రమంలో దొనికేల నవీన్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందె వేణుగోపాల్, విజయ్, దొమ్మటి శంకర్, సిర్ప నవీన్, షేర్ వేణు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశహితం, జాతీయ భద్రత కోసం కట్టుబడి పనిచేసే పార్టీ బిజెపి

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్, (సింగిడి)** బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలలో భాగంగా జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అలుగునూర్‌లోని తన నివాసంలో పార్టీ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో స్థాపించ బడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఎదిగిందన్నారు. పార్టీ సిద్ధాంతమైన "దేశం ముందుగా, పార్టీ తరువాత, వ్యక్తిగత ప్రయోజనం చివరగా" అనే నినాదమే బిజెపిని శక్తివంతమైన సంస్థగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. రెండు ఎంపీలతో ప్రారంభమైన పార్టీ ప్రస్థానం నేడు దేశాన్ని పాలించే స్థాయికి చేరుకుని వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి రావడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రత, దేశ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కార మార్గాలను అమలు చేస్తోంద న్నారు. "మేకిన్ ఇండియా", ఆత్మనిర్భర భారత్" కార్యక్ర మాల ద్వారా దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్తోందని చెప్పారు. ప్రపంచంలో అనేక దేశాలు యుద్ధాలతో అస్థిరతను ఎదుర్కొంటున్నప్పటికీ, భారత్ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోం దని ఆయన పేర్కొన్నారు. దేశం, రాష్ట్రాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

# ఘనంగా సంకటహర చతుర్థి పూజలు



**ధర్మపురి (సింగిడి)** సంకటహర చతుర్థి సందర్భంగా ధర్మపురి శ్రీ రామలిం గేశ్వర స్వామి ఆలయంలోని ఈశాన్య హేరంభ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే ఆలయంలో పూజా కార్యక్ర మాలు ప్రారంభమై, గణపతికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శిం చుకుని తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పూజా కార్యక్రమాలు వేదపండితుడు ప్రవీణ్, రామశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు నంబి అరుణ్, సహాయకులు ద్యావళ్ల సాయి తదితరులు సేవలందించారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 19-7-2026

## బీజేవైఎం మండల అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**డోర్నకల్ /మరిపెడ (సింగిడి):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 3 వ వార్డులో మరిపెడ మండలం బీజేవైఎంమండల అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసేయువ నాయకుడు బోడ రమేష్ నాయక్ అన్నారు..ఎల్లప్పుడూ బిజెపినాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడన్నారు. నేటి యువత బిజెపివైపు మొగ్గుచూపుతోందని, బోడ రమేష్ నాయక్ లాంటి యువ నాయకులను చూసి ఎందరోబీజేపీ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు గంగాధర్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పులిశ్రీనివాస్,బీజేపీ నాయకులు బానోత్ వీరన్న,వెన్ను సాగర్,జక్కులనాగరాజు,భూక్యా కాంతమ్మ,బింగి రమేష్,బానోత్ వీరన్న(ఎల్ ఐ సీ ),బోడ నరేష్ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన
# మౌలానా షేక్ ముజాహిద్





**మధిర, (సింగిడి):**ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో మాస్ ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంటును ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మరియు షేక్ హుస్సేన్ సాహెబ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది.

## 19న అంతర్ముఖ ఆనంద యోగ శిక్షణ.



**ఖమ్మం, (సింగిడి):** సత్య సాయి ధ్యానమండలి ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19వ తేదీన ఎం బి గార్డెన్స్ లో బిక్షమయ్య గురూజీ చే సంపూర్ణ ఆరోగ్యం కోసం ఒకరోజు అంతర్ముఖ ఆనంద యోగ శిక్షణ శిబిరం నిర్వహించబడుతుంది ఆ సందర్భంగా సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు సన్నాహక సమావేశము నిర్వహించడం జరిగింది అనంతరం ధ్యాన మండలి సభ్యురాలు దామా స్వరూప గారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ధ్యాన మండలి సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## ఘనంగా బాబూ జగ్‌జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



**రాజేంద్రనగర్ (సింగిడి):** దేశ గమనాన్ని మార్చిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్‌జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఆదివారం బుద్వేల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి గోషమాల్ జిల్లా ఇన్చార్జ్ వై శ్రీధర్ పూలమాలలు ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తూదళితుల, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జగ్‌జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమనీ ఆయన కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె. సదానందం రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు,
కె. క్రాంతి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి, పలువురు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని బాబూ జగ్‌జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**బుగ్గారం, (సింగిడి):** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై ఆదివారం నాడు ఎస్సీ, ఎస్టి కేసు నమోదు. వివరాల్లోకెళ్తే దూడ కిరణ్ బుగ్గారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తుంటారు. అదే గ్రామానికి చెందిన నగునూరి రాజశేఖర్ రోడ్డుపై కట్టిన ఫ్లెక్స్ ని దూడ కిరణ్ తొలగించాడని అనే నెపంతో రాజశేఖర్ అతని స్నేహితులు అమర్నాథ్,రోహన్ కలిసి కులం పేరుతో దూషించి భౌతిక దాడి చేశారని దూడకిరణ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్ఐ సతీష్ ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కొండాపూర్ సర్పంచ్ రంగయ్య రాజిరెడ్డి నూతన గృహప్రవేశం

### ముఖ్య అతిథులు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**చేగుంట(సింగిడి):**చేగుంట మండలం దుబ్బాక నియోజకవర్గం బోనాల కొండాపూర్ సర్పంచ్ రంగయ్య గారి రాజిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ చైర్మన్, బక్కి వెంకటయ్య, పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది రామవరంచంద్రశేఖర్ రెడ్డి, మరియు మాజీ ఎంపీటీసీ మాధవి గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కూడా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా బిత్తిరి సత్తి జన్మదిన వేడుకలు



**చేవెళ్ళ (సింగిడి):** ప్రేక్షకులను నవ్వులతో అలరించే బిత్తిరి సత్తి ఎదుగుదల మాకు గర్వకారణం అని సామాజిక సేవకులు, చేవెళ్ల కు చెందిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, మహమ్మద్ యాసిన్, బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల నాయకులు
మహమ్మద్ జాహేద్ అన్నారు. టెలివిజన్ ప్రముఖ వ్యాఖ్యాత, నటుడు ‘తుపాకి రాముడు’ హీరో బిత్తిరి సత్తి (కావలి రవికుమార్) జన్మదిన వేడుకలు శనివారం చేవెళ్ల మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాధారణ స్థితి నుంచి ఈ స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కష్టపడితే లక్ష్యాలను సాధించడం అసాధ్యం కాదని తెలిపారు. పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమవుతాయని రవికుమార్ నిరూపించారని తెలిపారు. అనంతరం బిత్తిరి సత్తి మాట్లాడుతూ... మిత్రులు, అభిమానులు చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రేక్షకుల ఆశీస్సులతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొంటూ మరింత మంచి వినోదాన్ని అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్, హనుమంతు, శ్రీనికేత్, రాజు, పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

### 9వ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా : వార్డు సభ్యులు పందుల రంజిత్ కుమార్

**మునుగోడు, (సింగిడి):** మునుగోడు గ్రామపంచాయతీ లోని 9వ వార్డులో, గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, వార్డు సభ్యులు పందుల రంజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ, గ్రామంలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను దశలవారీగా పరిష్కరిస్తున్నామని అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని దీనికి గ్రామస్తులు అందరూ సహకరించాలని కోరారు. వార్డు నెంబర్ పందుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, వార్డుని అన్ని విధాలుగా అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తానని వార్డు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డీఎన్ఏ నిర్మాణ ఆవిష్కర్త జేమ్స్ డేవీ వాట్సన్

### జీవశాస్త్ర విప్లవానికి పునాది వేసిన జేమ్స్ వాట్సన్
### జేమ్స్ డేవీ వాట్సన్ జయంతి

జీవశాస్త్ర చరిత్రను శాశ్వతంగా మార్చిన శాస్త్రవేత్తల్లో ముందు వరుసలో నిలిచేవాడు జేమ్స్ డేవీ వాట్సన్. డీఎన్ఏ నిర్మాణాన్ని ఆవిష్కరించి, జన్యు శాస్త్రంలో నవ చైతన్యానికి బాట వేసిన ఆయన శాస్త్రీయ దృష్టి, అధ్యయన నిబద్ధత, పరిశోధనలలో చూపిన మేధా ప్రతిభ శాస్త్ర లోకాన్ని ఆశ్చర్య చకిత మయ్యేలా చేశాయి.



జేమ్స్ డేవీ వాట్సన్ 1928 ఏప్రిల్ 6న అమెరికాలోని ఇల్లినాయ్ రాష్ట్రం, షికాగో నగరంలోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. చిన్ననాటి నుంచే అసాధారణ మేధస్సుతో మెరిసిన అతను రేడియో క్విజ్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బాల మేధావిగా గుర్తింపు పొందాడు. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే షికాగో విశ్వ విద్యాలయంలో ప్రవేశించి జంతు శాస్త్రంలో పట్టభద్రుడు అయ్యాడు.

అనంతరం శాస్త్రవేత్త ఎర్విన్ శ్రోడింజర్ రాసిన “ఔఞఞ్ అం ాఆఅటవ?” అనే పుస్తకాన్ని చదివిన తరువాత అతనిలో జన్యుశాస్త్రంపై ఆకర్షణ పెరిగింది. ఫలితంగా ఇండియానా విశ్వ విద్యాలయంలో చేరి, కేవలం 22 ఏళ్లకే జీవశాస్త్రంలో డాక్టరేట్‌ను పొందాడు.

1951లో వాట్సన్ బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో ఉన్న కావెండిష్ లాబొరేటరీలో పరిశోధకుడిగా చేరాడు. అక్కడ బ్రిటిష్ శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ క్రిక్‌ను కలుసుకుని, ఇద్దరూ కలసి జీవకణాల్లోని గూఢ రహస్యాన్ని వీడేందుకు కృషి ప్రారంభించారు -- అదే డీఎన్ఏ నిర్మాణాన్ని గుర్తించడమే.




1953లో వీరిద్దరూ డీఎన్ఏ అణువు నిర్మాణాన్ని --- డబుల్ హెలిక్స్ నమూనాగా ప్రతిపాదించారు. ఇది ఒక మెలి తిరిగిన నిచ్చెనను పోలి ఉంటుంది. ఈ నమూనా ద్వారా జీవ పదార్థంలో జన్యు సమాచారం ఎలా నిల్వ ఉంటుందో, ఎలా ప్రతిరూపించ బడుతుందో స్పష్టత వచ్చింది. ఈ ఆవిష్కరణ జీవశాస్త్రంలో ఓ మైలురాయిగా నిలిచింది.

ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తింపుగా జేమ్స్ వాట్సన్, ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందారు. రోసాలింద్ఫ్రాంక్లిన్ ఎక్స్-రే డేటా ఉపయోగించ బడినప్పటికీ, ఆమెను ఈ బహుమతికి అనర్హురాలిగా గుర్తించడం పెద్ద వివాదంగా మారింది.

డీఎన్ఏ నిర్మాణం గుర్తించిన తర్వాత వాట్సన్ కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో పనిచేశాడు. 1968లో ఆయన రచించిన ్ష్రవ ణశీబఎశ్రీవ ఎవశ్రీఅఞ పుస్తకం శాస్త్రీయ రంగంలో సంచలనం రేపింది. డీ ఎన్ ఏ ఆవిష్కరణ వెనుక ఉన్న వ్యక్తిగత కథ, పోటీ, భావోద్వేగాలు ఈ పుస్తకంలో వ్యక్తమయ్యాయి.

వాట్సన్ పరిశోధనలు ఆధునిక బయో టెక్నాలజీకి దారితీశాయి. జీన్ క్లోనింగ్, జీన్ బ్యాంకులు, జెనెటిక్ ఇంజినీరింగ్, నూతన ఔషధాల తయారీ, రోగ నిర్ధారణ పద్ధతులు--- వీటికి ఆయన కృషి పునాది వేసింది. ఆయన సారథ్యంలో క్యాన్సర్‌కు కారణమైన “ఆంకోజీన్” అనే జీన్‌ను గుర్తించడం అత్యంత కీలక ఘట్టం.

1968లో వాట్సన్ కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ ల్యాబొరేటరీ డైరెక్టర్‌గా నియమితు డయ్యాడు. ఇది జెనెటిక్ పరిశోధనకు ప్రధాన కేంద్రంగా మారింది. 1988లో ఆయన “హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్” కి మొదటి డైరెక్టర్‌గా నియమితు డయ్యాడు. ఈ ప్రాజెక్ట్‌కి లక్ష్యం --- మానవ జన్యు క్రమాన్ని పూర్తిగా మ్యాప్ చేయడం.

వాట్సన్ శాస్త్ర విజ్ఞానానికి పెద్ద కృషి చేసినప్పటికీ, కొన్ని వివాదాస్పద వ్యాఖ్యల వల్ల ఆయన పరువు నశించింది. జాతి, మేధస్సు, లింగ పరమైన అభిప్రాయాలు శాస్త్ర సమాజం నుండి తీవ్రంగా విమర్శలు పొందాయి. కొన్ని పదవులనూ ఆయన కోల్పోయారు. ఇవి అతని ఘనమైన శాస్త్ర కీర్తిపై కొంతమేర మచ్చలు మిగిల్చాయి.

జేమ్స్ డేవీ వాట్సన్ -- ఒక శాస్త్రవేత్త, ఆవిష్కర్త, రచయిత. డీ ఎన్ ఏ నిర్మాణం ఆవిష్కరణ ద్వారా ప్రపంచం జీవ పదార్థం యొక్క మూల భూతమైన గమనాన్ని అర్థం చేసుకుంది. ఆయన కృషి వల్ల ఆధునిక జీవశాస్త్రానికి పునాది పడింది. అయితే వ్యక్తిగత అభిప్రాయాల వల్ల కొంతకాలంలో వివాదాలకు లోనైనా, శాస్త్రీయ ప్రపంచంలో ఆయన చేసిన రచనలు, పరిశోధనలు, ప్రేరణ యుగయుగాల వరకు నిలిచి పోతాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## బీసీ బిడ్డకు దక్కిన అరుదైన గౌరవం

**బిజెపి మండల అధ్యక్షుడిగా దొంతర వేన రమేష్**
**బిజెపి బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తా, రమేష్ యాదవ్**



**జమ్మికుంట, (సింగిడి)::** బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డకు నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు పనిచేయడమే కాకుండా పార్టీ ఏ పిలుపు ఇచ్చిన వెనుకంజ వేయకుండా పనిచేస్తూ ముందుకు సాగుతున్న బీసీ బిడ్డ దొంతర వేన రమేష్ కు అరుదైన గౌరవం దక్కింది. జమ్మికుంట మండలంలోని మాచన పల్లి గ్రామానికి చెందిన దొంతరవేన రమేష్ ను బిజెపి మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం బిజెపి ఓబీసీ నాయకునిగా పనిచేస్తూ జమ్మికుంట మండల ఉపసర్పంచ్ల పోరం అధ్యక్షునిగా పనిచేస్తున్న రమేష్ కు మరో అరుదైన గౌరవం లభించింది. మొదటి నుండి బిజెపి పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో కృషి చేయడమే కాకుండా అంచలంచలుగా ఎదుగుతూ తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని ఆశయ సాధన కోసం పనిచేసే నాయకుడిగా బీసీ బిడ్డగా గుర్తింపు పొందారు. ఎన్నిక ఏదైనా అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రచారంలో దూసుకెళ్లేవాడు. గత కొద్ది సంవత్సరాలుగా బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తు న్న రమేష్ యాదవ్ సేవలను గుర్తించిన అధిష్టానం మండల అధ్యక్షునిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడమే కాకుండా బిజెపి ప్రభుత్వం చేస్తున్న అనేక కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి గ్రామీణ స్థాయి నుండి మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తో పాటు సీనియర్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నతూండ్ల దుబ్బజాతరలో అఖండ నాగప్రతిష్టకు సర్వం సిద్ధం



**మల్హర్,(సింగిడి):** మండలంలోని చిన్నతూండ్ల గ్రామ శివారులోని శ్రీ సమ్మక్క-సారలమ్మ దుబ్బజాతర ప్రాంగణం రేపు ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా మారనుంది. చిన్నతూండ్ల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అఖండ నాగప్రతిష్ఠాపన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహోత్సవాన్ని లోక కల్యాణార్థం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి నాగేంద్ర స్వామిని ప్రతిష్టించనున్నారు. ఇప్పటికే ఆలయ పరిసర ప్రాంతంలో శుభ్రత పనులు చేపట్టి, భక్తుల రాకపోకలకు అనుకూలంగా ఏర్పాట్లు చేశారు. ఈ అఖండ నాగప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని నాగేంద్ర స్వామి ఆశీర్వాదాలు పొందాలని భక్తులకు ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

## చేవెళ్లలో వృద్ధుడు అదృశ్యం



**చేవెళ్ళ (సింగిడి)::**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన తలారి నర్సింలు (75) శనివారం మధ్యాహ్నం కనిపించకుండా పోయారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఏప్రిల్ 4న మధ్యాహ్నం 12 గంటల సమయంలో చేవెళ్లలోని ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన ఆయన తిరిగి రాలేదు. బంధువులు, స్థానికులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఇప్పటికీ ఆచూకీ లభించలేదు. ఆయన గురించి సమాచారం తెలిసిన వారు 9676870248 నంబర్‌కు సంప్రదించి తెలియజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్విచ్ నొక్కగానే.. 200 ఏళ్ల విజ్ఞానం వెలుగు!



ఒక చిన్న స్విచ్.. ఒక క్షణం.. అంతే మన ఇంట్లో బల్బు వెలుగుతుంది. మనకు అది సాధారణం. కానీ అదే క్షణంలో, రెండు శతాబ్దాల మానవ మేధస్సు, వేల కిలోమీటర్ల ప్రయాణం, అద్భుతమైన భౌతిక శాస్త్రం నిశ్శబ్దంగా పని చేస్తున్నాయి. 1831లో మైఖేల్ ఫెరడే కనుగొన్న ‘ఎలక్ట్రోమాగ్నెటిక్ ఇండక్షన్’ సూత్రం నుంచి ప్రారంభమైన ప్రయాణం, 1880లలో ఎడిసన్--టెస్లా మధ్య జరిగిన ‘కరెంట్ వార్’తో మరింత వేగం అందుకుంది. చివరికి టెస్లా ప్రతిపాదించిన ఏసీ విద్యుత్తే ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందింది. ఈరోజు మనం స్విచ్ నొక్కిన ఆ ఒక్క క్షణంలో, ఎక్కడో పవర్ ప్లాంట్‌లో పుట్టిన శక్తి, అయస్కాంత క్షేత్రాల మార్గంలో ప్రయాణించి, ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా సమతుల్యంగా మారి, మన ఇంటి వెలుగుగా రూపాంతరం చెందుతుంది.

వోల్టేజ్ రహస్యం
ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ ఒకే విధంగా ఉండదు, ఇది శాస్త్రం, ఆర్థికం, అవసరాల సమతుల్య నిర్ణయం. అమెరికా వంటి దేశాలు 110 వోల్టులపై ఆధారపడితే, భారత్, యూరప్ దేశాలు 220 వోల్టులను అనుసరిస్తున్నాయి. వోల్టేజ్ పెరిగినప్పుడు, అదే శక్తిని తరలించడానికి తక్కువ విద్యుత్ ప్రవాహం సరిపోతుంది. దీని వల్ల తీగల పరిమాణం తగ్గి, రాగి వినియోగం తగ్గుతుంది. అలాగే, ప్రసార సమయంలో వేడి రూపంలో జరిగే శక్తి నష్టం కూడా తగ్గుతుంది. ప్రారంభ దశలో భద్రత, సాంకేతిక పరిమితుల కారణంగా 110 వోల్టులు ప్రాచుర్యం పొందాయి, తరువాత సామర్థ్యం కోసం యూరప్ దేశాలు 220 వోల్టులను ఎంచుకున్నాయి. భారత్ కూడా అదే విధానాన్ని అనుసరించడం వల్ల సమర్థవంతమైన విద్యుత్ పంపిణీ సాధ్యమైంది.

నిశ్శబ్ద వీరుడు ‘ట్రాన్స్‌ఫార్మర్’
విద్యుత్ వ్యవస్థలో అత్యంత కీలకమైన భాగం ట్రాన్స్‌ఫార్మర్. ఇది ఎటువంటి కదిలే భాగాలు లేకుండా, అయస్కాంత క్షేత్రాల సూత్రంపై పనిచేస్తూ వోల్టేజ్‌ను పెంచడం, తగ్గించడం చేస్తుంది. సాధారణంగా 11ఎవ పరిధిలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు, దీన్ని సుదూర ప్రాంతాలకు పంపించడానికి స్టెప్-అప్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా 2,20,000 వోల్టుల వరకు పెంచుతారు. గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత, స్టెప్-డౌన్ ట్రాన్స్‌ఫార్మర్లు దానిని 440 వోల్టులకు, చివరికి మన ఇళ్లలో ఉపయోగించే 220 వోల్టులకు తగ్గిస్తాయి. ఈ ప్రక్రియలో ట్రాన్స్‌ఫార్మర్లు అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తూ, విద్యుత్‌ను భద్రంగా, సమర్థవంతంగా మనకు అందజేస్తాయి.

స్మార్ట్ గ్రిడ్ నుండి వైర్‌లెస్ వరకు
ప్రస్తుత కాలంలో విద్యుత్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ‘స్మార్ట్ గ్రిడ్’ సాంకేతికత ద్వారా విద్యుత్ అవసరాన్ని ముందుగానే అంచనా వేసి, సమర్థవంతంగా పంపిణీ చేసే విధానాలు అభివృద్ధి చెందుతున్నాయి. అలాగే, ‘సాలిడ్ స్టేట్ ట్రాన్స్‌ఫార్మర్లు’ వంటి ఆధునిక పరిజ్ఞానాలు విద్యుత్ నియంత్రణలో కొత్త మార్గాలను చూపిస్తున్నాయి. వైర్‌లెస్ విద్యుత్ ప్రసారం పై కూడా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాలు విద్యుత్ వినియోగాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు, భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన వ్యవస్థలకు దారి తీస్తాయి. నేడు మనం స్మార్ట్ గ్రిడ్లు, వైర్‌లెస్ ఛార్జింగ్ గురించి మాట్లాడుకుంటున్నాం. కానీ వీటన్నింటికీ పునాది 200 ఏళ్ల క్రితం పడింది. మనము వాడే ప్రతి యూనిట్ విద్యుత్ వెనుక శతాబ్దాల శాస్త్రీయ పోరాటం, మానవ మేధస్సు వెలుగు దాగి ఉంది.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ 9640466464**



singidinews@gmail.com

# స్లిమ్‌గా మారిన ఫోటోలతో..

## మరోమారు వార్తల్లో నటి నమిత



ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత స్లిమ్‌గా మారారు ఏంటి?, నిజంగా ఇది నమితేనా?, స్టైలిష్ లుక్ అదిరిపోయింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా మంది ఆమె కొత్త లుక్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నమిత సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. కన్నడ, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'సొంతం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. 'ఒక రాజు ఒక రాణి', 'ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి', 'బిల్లా', 'నాయకుడు', 'సింహా', 'మన్యం పులి' వంటి చిత్రాల్లో నటించారు. ముఖ్యంగా బాలకృష్ణ నటించిన 'సింహా' సినిమాలో ఆమె గ్లామర్, నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెళ్లి అనంతరం సినిమాలకు విరామం ఇచ్చిన నమిత గత కొన్నేళ్లుగా పూర్తిగా కుటుంబ జీవితానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే తాజాగా ఆమె ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి సరికొత్త లుక్‌లో కనిపించడంతో.. త్వరలోనే మళ్లీ వెండితెరపై రీఎంట్రీ ఇవ్వబోతున్నారా? అనే చర్చ సినీ వర్గాల్లో మొదలైంది. అయితే దీనిపై నమిత నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.




ఆదివారం
19-7-2026

# ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ



రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును సృష్టించింది. అభిమానులు ఈ పోస్టర్‌ను భారీ స్థాయిలో షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఒక డిజిటల్ వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికార్డును కాదు, తన సొంత రికార్డునే బద్దలు కొట్టారు. గతంలో 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ 5.19 లక్షల షేర్లతో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు 'ఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ ఆధిపత్యం మరింత బలపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్ అభిమానులను అంతగా ఆకట్టుకోవడానికి ప్రధాన కారణం అందులో కనిపించిన ప్రభాస్ లుక్. ఒక వార్ గ్ టే లో గాయాలతో కూర్చుని ఉన్న ఆ రూపం చాలా క్రేజీగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్‌కు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ లుక్‌తో వచ్చిన ఈ రికార్డు సినిమా చుట్టూ ఉన్న హైప్‌ను మరింత పెంచింది. ప్రభాస్ అభిమానులతో పాటు, సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియడ్ వార్ డ్రామాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్




సిన్మా సింగిడి
Cinma Singidi

# ప్రియాంక బర్త్‌డే

## విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల

మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనా లకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకా రం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజి నెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

# ఆర్17 పట్టాలెక్కనుందని ప్రచారం



ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవు తోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్–రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737